ప్రజాజ్యోతి

వరంగల్

ములుగు,మహబూబాబాద్, జనగామ,
జయశంకర్ భూపాలపల్లి,
వరంగల్, హన్మకొండ

సోమవారం 5-1-2026 పేజీలు : 10



ఛత్రపతి శివాజీ విగ్రహ దగ్ధానికి ప్రయత్నించిన

## బాద్యులు పై కఠిన చర్యలు తీసుకోవాలి

రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

రాయపర్తి జనవరి 4 ప్రజా జ్యోతిః

వరంగల్ జిల్లా రాయపర్తి మండలం బంధన్ పల్లి గ్రామంలోస్థానిక గ్రామస్తులు ఏర్పాటు చేసుకొని ప్రారంభానికి సిద్ధంగా ఉన్న ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహంను ఇటీవల కొంత మంది దుండగులు విగ్రహానికి నిప్పు అంటీచగా కొంత మేర విగ్రహము కాలిపోయినది. కాగా ఆదివారంస్థానిక నాయకులతో కలిసి విగ్రహానికి పాలాభిషేకం చేసి, ఛత్రపతి శివాజీ మహారాజ్ ఒక గొప్ప భారతీయ యోధుడు,

మిగతా 6లో...

## చరిత్రలో కనివిని ఎరుగని రీతిలో

# మేడారం జాతర నిర్వహణ

- ఆదివాసీ బీజాల సుందర శిల్పాలతో సమ్మక్క-సారలమ్మ ఆలయ ప్రాంగణం
- గిరిజన సంస్కృతి సాంప్రదాయాలకు శాశ్వత చిరునామా
- రాష్ట్ర రెవెన్యూ,హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి)::

ఆదివాసీ బీజాల సుందర శిల్పాలతో మేడారం సమ్మక్క సారలమ్మ ఆలయ ప్రాంగణం గిరిజన సంస్కృతి సాంప్రదాయాలకు శాశ్వత చిరునామాగా నిలుస్తుందని, చరిత్రలో కనీవిని ఎరుగని రీతిలో ప్రజాప్రభుత్వం మేడారం జాతరను నిర్వహించడానికి సంకల్పించుకుందని రాష్ట్ర రెవెన్యూ,హౌసింగ్,సమాచార పౌరసంబంధాల శాఖలమంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.ఆదివారం ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారం సమ్మక్కసారలమ్మ దేవాలయంనకు హెలికాప్టర్లో చేరుకున్న రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్,సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షమశాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క,జిల్లా కలెక్టర్ దివాకర,మహబూబా బాద్ ఎస్పీ శబరీష్ ,భూపాల పల్లి ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, ఐటిడిఏ పిఓ చిత్రామిశ్రా, పుష్పగుచ్చాలు ఇచ్చి ఘన స్వాగతం పలికారు.రాష్ట్ర రెవెన్యూ,హౌసింగ్,సమాచార పౌర సంబంధాల శాఖ



మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, మంత్రి సీతక్క,జిల్లా కలెక్టర్ దివాకర లతో కలిసి ఆలయ ప్రాంగణ ల్యాండ్ స్కేపింగ్ పనులను,ప్రధాన ఆర్చీ నిర్మాణ పనులు,హరిత హెూటల్ జంక్షన్ సుందరీకరణ, రహదారి నిర్మాణ పనులను,జంపన్నవాగు స్నాన ఘట్టాలు, లెవెలింగ్ పనులను, నీటినిల్వ కోసం ఏర్పాటు ...

మిగతా 7లో...

## కారును ఢీకొన్న బైక్

- వ్యక్తికి తీవ్ర గాయాలు
- ధర్మసాగర్ వైన్ షాప్ ముందు రోడ్డుపైనే వాహనాల పార్కింగ్
- రోడ్డుపై వాహనాల పార్కింగ్ కారణంగా ప్రమాదాలు
- బైక్ నడుపుతున్న వ్యక్తికి తీవ్ర గాయాలు ఆసుపత్రికి తరలింపు

2 లో..

## కొత్తకొండ సమ్మక్క సారలమ్మ చైర్మన్‌గా లక్ష్మణ్ నాయక్

భీమదేవరపల్లి: జనవరి 4 (ప్రభాతవార్త)ః మండలంలో కొత్తకొండ గ్రామంలో సమ్మక్క సారలమ్మ జాతర చైర్మన్ గా గుగులోతు లక్ష్మణ్ నాయక్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ నాయక్ మాట్లాడుతూ జాతర లో భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా జాతర ఏర్పాట్లు చేస్తానని అన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ , కొత్తకొండ కాంగ్రెస్ పార్టీ నాయకులకు నూతన చైర్మన్ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పిడిశెట్టి కనకయ్య పూదరి రవీందర్, కంకల సమ్మయ్య, దుడల సంపత్, సిద్ధమల్ల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా అయ్యప్ప మహా పడిపూజ

**అయ్యప్ప నామస్మరణతో మార్మోగిన మండపం**

**భక్తులను మంత్రముగ్ధులను చేసిన మాలధారుల భజనలుఉకీర్తనలు**





**ఆత్మకూరు, జనవరి 04 (ప్రజాజ్యోతి):** ఆత్మకూరు మండలంలోని నీరుకుళ్ళ గ్రామంలో హరిహరసుతుడు అయ్యప్ప స్వామి మహా పడిపూజ ఆదివారం భక్తిశ్రద్ధలతో అత్యంత వైభవంగా నిర్వహించారు. సలేంద్ర వినోదాచార్యుల స్వామి స్వగృహంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమం, పురోహితులు కరుణాకరాచార్య స్వామి వేద మంత్రోచ్చారణల మధ్య ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. తొలుత గణపతి, మహాలక్ష్మి, అయ్యప్ప స్వాములకు దీపారాధనలు నిర్వహించగా, అనంతరం అయ్యప్ప స్వామికి పంచామృతాలు, పండ్లు, పుష్పాలతో విశేష అభిషేకాలు చేశారు. కన్నెస్వామితో కలిసి నైవేద్యం సమర్పించిన తరువాత మహా పడి వెలిగించగా, జ్యోతిరూపుడైన అయ్యప్ప స్వామి తొమ్మిదో మెట్టుపై భక్తులకు దివ్య దర్శనమిచ్చారు. అయ్యప్ప దీక్ష మాలధారుల అయ్యప్ప నామస్మరణ, భజనలు, కీర్తనలతో మండపం మార్మోగింది. మాలధారులు పేరతుల్లి ఆటలతో భక్తులను అలరించగా, ఆధ్యాత్మిక ఆనందం పరాకాష్టకు చేరింది. అనంతరం భక్తులు స్వామివారి తీర్థ ప్రసాదాలను స్వీకరించి పరవశించారు. ఈ మహా పడిపూజ కార్యక్రమంలో అయ్యప్ప దీక్షదారులు శ్రీనివాసరెడ్డి, కొండ బత్తుల శ్రీధర్, పెరుమాళ్ళ మహేందర్, ఓదెల లక్ష్మయ్య, వినయ్, వడ్డేపల్లి రాజు, ఎరుకొండ మధుకర్, కందగట్ల విజయ్ కుమార్, కొండ బత్తుల సుమంత్ తేజ, యూట్యూబర్ 'ఆల్ ఇన్ వన్ల శంకర్‌తో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఆధ్యాత్మిక వాతావరణంతో నిండిపోయి, అయ్యప్ప స్వామి కృపతో శాంతిఉసద్భావనలు వెల్లివిరిశాయి. ఈ సందర్భంగా వినోదాచార్యులు మాట్లాడుతూ.. స్వాముల సమన్వయంతో ఈ కార్యక్రమం విజయవంతంగా పూర్తయిందని తెలిపారు. ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు గ్రామంలో ఐక్యత, శాంతి, సద్భావనలను పెంపొందిస్తాయని వారు పేర్కొన్నారు.

## రాజీవ్ గాంధీ మెమోరియల్ నేషనల్ ఓపెన్ కరాటే ఛాంపియన్ షిప్- 2026

**పరకాల జనవరి 04 ప్రజా జ్యోతి:** క్రియేటివ్ కరాటే వారి ఆధ్వర్యంలో పరకాల పట్టణంలోని మయూరి గార్డెన్ లో ఏర్పాటుచేసిన రాజీవ్ గాంధీ మెమోరియల్ నేషనల్ ఓపెన్ కరాటే ఛాంపియన్ షిప్ -2026 34వ వార్షికోత్సవ కార్యక్రమం ఏర్పాటు చేయగా ఈ కార్యక్రమానికి విచ్చేసి వారి చేతులు మీదగా ప్రారంభోత్సవం చేసి బహుమతులు అందజేసిన పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు మున్సిపల్ మాజీ చైర్మన్ సోదా రామకృష్ణ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కట్కూరి దేవేందర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు కొయ్యడ శ్రీనివాస్, డాక్టర్ అభిరామ్, సమన్వయ కమిటీ సభ్యులు ఎండి రంజాన్ అలీ,మున్సిపల్ మాజీ కౌన్సిలర్స్ బండి సదానందం గౌడ్,మార్క రఘుపతి గౌడ్, నల్లెల్ల అనిల్




కుమార్, ఆర్ సి చైర్మన్ పాపయ్య, మాస్టర్ మాద సంపత్, కరాటే మాస్టర్స్ తదితరులు పాల్గొన్నారు.

# కారును ఢీకొన్న బైక్ వ్యక్తి కి తీవ్ర గాయాలు

**ధర్మసాగర్ వైన్ షాప్ ముందు రోడ్డుపైనే వాహనాల పార్కింగ్**

**రోడ్డుపై వాహనాల పార్కింగ్ కారణంగా ప్రమాదాలు**

**బైక్ నడుపుతున్న వ్యక్తికి తీవ్ర గాయాలు ఆసుపత్రికి తరలింపు**



**ధర్మసాగర్, జనవరి 04(ప్రజాజ్యోతి):** ధర్మసాగర్ మండల కేంద్రంలోని వైన్ షాప్ ముందు ప్రజా రహదారిపై అనుమతి లేకుండా వాహనాలను అడ్డదిడ్డంగా పార్క్ చేయడం వల్ల రోడ్డు ప్రమాదాలు పెరుగుతున్నాయి. నిత్యం రద్దీగా ఉండే ఈ ప్రాంతంలో వాహనాలను రోడ్డుపైనే నిలిపివేయడంతో వాహనదారులకు దారి లేక తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఈ నేపథ్యంలో ఆదివారం రాత్రి వైన్ షాప్ ముందు కారును బైక్ ఢీకొన్న ఘటన చోటుచేసుకుంది. ఈ ఘటనలో బైక్ నడుపుతున్న వ్యక్తికి తీవ్ర గాయాలు కాగా, స్థానికులు వెంటనే స్పందించి అతడిని చికిత్స నిమిత్తం సమీపంలోని అంబులెన్స్ లో ఆసుపత్రికి తరలించారు.వైన్ షాప్ ముందు రోడ్డుపై వాహనాల పార్కింగ్ చేయడం వల్లనే ప్రమాదం జరిగిందని అక్కడ ఉన్న వారు ఆరోపిస్తున్నారు. ముఖ్యంగా వైన్ షాప్ కు వచ్చిన వారు వాహనాలను రోడ్డుపైనే వదిలివేయడం వల్ల ప్రమాదాల ముప్పు మరింత పెరుగుతోందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా సంబంధిత శాఖ అధికారులు స్పందించి వైన్ షాప్ ముందు వాహనాల పార్కింగ్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని, ప్రత్యేక పార్కింగ్ ఏర్పాటు చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. లేదంటే పెద్ద ప్రమాదం జరిగే అవకాశం ఉందని స్థానికులు హెచ్చరిస్తున్నారు.

## మున్నూరుకాపు కార్పొరేషన్ ఏర్పాటు చెయ్యాలి

**హనుమకొండ జిల్లా ప్రతినిధి జనవరి 04 ప్రజాజ్యోతి..**

తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రిదుద్దిళ్ల శ్రీధర్ బాబుని టీపీసీసీ నాయకులు ఇ.వి. శ్రీనివాస్ రావు, చిట్ల సత్యనారాయణ, రుద్ర సంతోష్, తూము వినయ్, సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షులు మిద్దెల జితేందర్, గద్వాల్ జిల్లా అధ్యక్షులు మలిచేటి రాజీవ్ రెడ్డి లు మర్యాదపూర్వకంగా కలిసి



నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మున్నూరుకాపు కార్పొరేషన్ ఏర్పాటు అంశాన్ని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడే అసెంబ్లీ వేదికగా మున్నూరుకాపు కార్పొరేషన్ అవసరంపై గళమెత్తి, మున్నూరుకాపు సమాజ విశ్వాసాన్ని సంపాదించిన నాయకుడు దుద్దిళ్ల శ్రీధర్ బాబుని నాయకులు గుర్తుచేశారు. ప్రస్తుతం ప్రభుత్వంలో కీలక బాధ్యతలు నిర్వహిస్తున్న నేపథ్యంలో, మున్నూరుకాపు కార్పొరేషన్ ఏర్పాటు, దానికి సంబంధించిన నిధుల కేటాయింపుపై ప్రభుత్వ స్థాయిలో సమగ్రంగా చర్చించి ముఖ్యమంత్రితో ఈ అంశంపై మాట్లాడాలని కాంగ్రెస్ నాయకులు వినయపూర్వకంగా విన్నవించగా, మంత్రి శ్రీధర్ బాబు సానుకూలంగా స్పందించారు. అదేవిధంగా, ఉమ్మడి పది జిల్లాలకు చెందిన నాయకులతో ఒక వారంలో విస్తృత స్థాయి సమావేశాన్ని ఏర్పాటు చేసి, ఈ అంశంపై సమగ్రంగా చర్చించేందుకు సమయం కేటాయించాలని కోరగా, దానిపైనా మంత్రి సానుకూలంగా స్పందించారు. అనంతరం టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ, మున్నూరుకాపు కార్పొరేషన్ ఏర్పాటు అంశాన్ని ప్రస్తావించగా, టీపీసీసీ అధ్యక్షులు కూడా సానుకూలంగా స్పందించిన్నట్లు తెలియచేశారు.

## ఆర్సిటిఏటి డైరీ ఆవిష్కరించిన ఎమ్మెల్యే నాయిని

**హనుమకొండ జిల్లా ప్రతినిధి జనవరి 04 ప్రజా జ్యోతి:**

హనుమకొండ నక్కలగుట్టలోని రిటైర్డ్ కాలేజ్ టీచర్ అసోసియేషన్ కార్యాలయంలో నిర్వహించిన డైరీ ఆవిష్కరణ కార్యక్రమానికి వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ముఖ్య




అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సమాజ నిర్మాణంలో అధ్యాపకుల సేవలు మరువలేనివని అన్నారు. పదవీ విరమణ చేసినా విద్యావేత్తల అనుభవం సమాజానికి ఎంతో అవసరమని పేర్కొన్నారు. రిటైర్డ్ కాలేజ్ టీచర్ అసోసియేషన్ అభివృద్ధికి తమ వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చిన ఆయన, అసోసియేషన్ భవన నిర్మాణానికి తన నియోజకవర్గ అభివృద్ధి నిధులు (సీడీఫ్) నుంచి రూ.10 లక్షలను మంజూరు చేస్తానని ప్రకటించారు.తమ ఆహ్వానానికి మన్నించి విచ్చేసిన సందర్భంగా ఎమ్మెల్యేని అసోసియేషన్ సభ్యులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు, సభ్యులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## వృధాగా పోతున్న మిషన్ భగీరథ నీరు

**భీమదేవరపల్లి:జనవరి 4 (ప్రజా జ్యోతి):** కొత్తకొండ నుండి ముల్కనూర్ వెళ్లే రహదారి పక్కన మిషన్ భగీరథ పైప్ లైన్ వాల్ నుండి నీరు వృధా పోతున్నాయి. ప్రజలకు నీళ్లు అందించే సౌకర్యం ఉన్న నీరు రోడ్డుపై పారుతుంది. మిషన్ భగీరథ పైపులైను ఎవరూ పట్టించుకోకవడంతో వృధాగా నీరు ఏరులై పారింది. ఈ భగీరథ పైపుల నుండి ఉవ్వెత్తున ఎగిసిపడే నీటిని



చూసి ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. ఉన్నత అధికారులు స్పందించి ఈ లీకేజీని మరమ్మత్తులు చేయించాలని ప్రజలు కోరుకుంటున్నారు.

# ఓటరు జాబితా సవరించే వరకు భూపాలపల్లి మున్సిపల్ ఎన్నికలు వాయిదా వేయండి

**టి.ఆర్. పి జిల్లా అధ్యక్షుడు రవి పటేల్.**

భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని ఓటర్ జాబితా పూర్తిగా తప్పులతడకగా మారిందని, వెంటనే సవరించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రాజ్యాధికార పార్టీ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు రవి పటేల్ ఆదివారం రోజున భూపాలపల్లిలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రవి పటేల్ మాట్లాడుతూ, భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 30 వార్డులలో ఓటర్ జాబితాలో తీవ్రమైన అక్రమాలు చోటుచేసుకున్నాయని తెలిపారు. కొన్ని వార్డులలో ఒకే ఇంటి నెంబర్‌పై 70 నుండి 80 వరకు ఓట్లు నమోదు చేయడం, బై నంబర్లతో నకిలీ ఓట్లను చేర్చడం ద్వారా ప్రజలను, అధికారులను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆరోపించారు. ప్రజాస్వామ్యంలో అత్యంత విలువైన ఓటు అనే ఆయుధాన్ని ప్రజల నుండి దూరం చేయడానికి కొందరు రాజకీయ స్వార్థంతో తప్పుడు ఓటర్ జాబితాలను రూపొందిస్తున్నారని విమర్శించారు. ఈ చర్యలను తెలంగాణ రాజ్యాధికార పార్టీ తీవ్రంగా ఖండిస్తోందని స్పష్టం చేశారు. ప్రస్తుతం ఉన్న ఓటర్ జాబితాను పూర్తిగా పరిశీలించి, జిల్లా కలెక్టర్, ఆర్డీవో, మున్సిపల్ కమిషనర్ గార్లు ప్రత్యేక చొరవ తీసుకొని తప్పులున్న ఓట్లను వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. ప్రతి వార్డులో ఆ ఇంటి నెంబర్‌లో వాస్తవంగా నివసిస్తున్న వ్యక్తులకు మాత్రమే ఆయా వార్డులలో ఓటు ఉండే విధంగా కొత్తగా సవరించిన ఓటర్ జాబితా రూపొందించాలి అని కోరారు. అలాగే, వేరే గ్రామాల నుండి వచ్చి భూపాలపల్లిలో నివసించని కొందరికి అక్రమంగా



ఓట్లు నమోదు కావడం, అలాగే రామప్ప కోటర్స్, ఇతర ప్రాంతాలకు వెళ్లిన సుమారు 1000 మంది ఓటర్ల పేర్లు ఇంకా జాబితాలో కొనసాగడం తీవ్ర అన్యాయమని అన్నారు. ప్రస్తుతం వారు నివసిస్తున్న వార్డులలో మాత్రమే ఓటు హక్కు కల్పించి, ఇతర వార్డులలో ఉన్న అక్రమ ఓట్లను తప్పనిసరిగా తొలగించాలని అధికారులను డిమాండ్ చేశారు. ఓటర్ జాబితా సవరణ పూర్తయ్యే వరకు భూపాలపల్లి మున్సిపాలిటీ ఎన్నికలను వాయిదా వేయాలని తెలంగాణ రాజ్యాధికార పార్టీ పక్షన రవి పటేల్ గారు డిమాండ్ చేశారు. ఈ విలేకరుల సమావేశంలోతెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా నాయకులు ఇనుగాల ప్రణయ్ రాజ్, అనంతుల సంపత్ (బొట్టు), కొటం సురేందర్, రొడ్డ శ్రీనివాస్, తరంగుల నికిష్, రత్నాకర్ తదితరులు పాల్గొన్నారు.

# పట్టణ ప్రజల భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు

**ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

**భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి, జనవరి 4.** భూపాలపల్లి పట్టణ ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు చేస్తున్నట్లు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఈరోజు ఆదివారం భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని సుభాష్ కాలనీ, మంజూరునగర్లో రూ.10కోట్లతో ఇంటిగ్రేటెడ్ వెజ్ & నాన్ వెజ్ మార్కెట్ బ్యాలెన్స్ పనులు మరియు ఆడిటోరియం బ్యాలెన్స్ పనులకు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బట్టు కరుణాకర్ తో కలిసి శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... భూపాలపల్లి నియోజకవర్గంను రాష్ట్రంలోనే ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతామన్నారు. భవిషత్తు అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు చేస్తున్నట్లు తెలిపారు. సదరు గుత్తేదారు పనులను సకాలంలో



నాణ్యతతో పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులందరూ పాల్గొన్నారు.

# సి.బి.ఐ కోర్టు ప్రిన్సిపల్ జడ్జ్
# డా. పట్టాభిరామారావు భద్రకాళీ అమ్మవారిని దర్శించుకున్నారు

**దేవస్థాన అర్చకులు, అధికారులు పూర్ణకుంభం, మంగళవాద్యాలతో ఘన స్వాగతం పలికారు**



**హనుమకొండ, జనవరి 04(ప్రజా జ్యోతి):** వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళీ దేవస్థానాన్ని ఆదివారం సాయంకాలం హైదరాబాదు నాంపల్లి సి.బి.ఐ కోర్టు ప్రిన్సిపల్ జడ్జ్ డా. పట్టాభిరామారావు కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన న్యాయమూర్తి డా. పట్టాభిరామారావుకు దేవస్థాన అర్చకులు, అధికారులు పూర్ణకుంభం, మంగళవాద్యాలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజానంతరం అమ్మవారి శేషవస్త్రాలను బహూకరించి మహాదాశీర్వచనం నిర్వహించి ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ సీనియర్ సివిల్ జడ్జ్ రామలింగం, దేవస్థాన ధర్మకర్త తానుపునూరి వీరన్న తదితరులు పాల్గొన్నారు. ఈ విషయాన్ని దేవస్థాన కార్యనిర్వహణాధికారి, సహాయ కమిషనర్ రామల సునీత తెలిపారు.



# రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా డ్రైవర్లకు వైద్య పరీక్షలు




**హసన్‌పర్తి, జనవరి-04(ప్రజాజ్యోతి):** జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా హనుమకొండ జిల్లా రోడ్డు రవాణా శాఖ కార్యాలయంలో డ్రైవర్లకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఆదివారం రోజున జిల్లా ఉప రవాణా అధికారి వేణుగోపాల్ ఆధ్వర్యంలో స్థానిక ఆటో, బస్సు, లారీ డ్రైవర్లకు హసన్‌పర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది వైద్య సేవలు అందించారు. వైద్యాధికారులు డాక్టర్ రాం భార్గవ్, డాక్టర్ సురేష్‌లు డ్రైవర్లకు సాధారణ ఆరోగ్య పరీక్షలు నిర్వహించి అవసరమైన సూచనలు, సలహాలు ఇచ్చారు. అలాగే కంటి వైద్య నిపుణులు జి. మల్లారెడ్డి, కే. నరేష్‌లు కంటి పరీక్షలు చేసి అవసరమైన వారికి కంటి అద్దాలు పంపిణీ చేశారు. ఈ శిబిరంలో మొత్తం 75 మందికి వైద్య పరీక్షలు నిర్వహించగా, 63 మందికి కంటి పరీక్షలు చేసి తగిన అద్దాలు అందజేశారు. కార్యక్రమంలో డిటిఓ వేణుగోపాల్, ఏఎంవిఐలు ఉదయ్, శ్రావ్య లు, వైద్యాధికారులు అలాగే ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పర్యవేక్షకుడు లచ్చులు, నర్సింగ్ అధికారులు లలిత, కల్పన, సువర్ణ, మేరీ, ఆరోగ్య సహాయకులు కే. సంతోష్, జై నగేష్, ఎండి. మోసిన్, ప్రసాద్‌తో పాటు ఆశా కార్యకర్తలు పాల్గొని శిబిరాన్ని విజయవంతం చేశారు.

# సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడిగా కేతిరి లక్ష్మారెడ్డి గారు

**-ఏకగ్రీవంగా ఎన్నుకున్న సర్పంచులు**

**భీమదేవరపల్లి: జనవరి 04 , (ప్రజా జ్యోతి ):** భీమదేవరపల్లి మండలం గాంధీనగర్ గ్రామానికి చెందిన ఏకగ్రీవ సర్పంచ్ కేతిరి లక్ష్మారెడ్డిని సర్పంచ్ ల ఫోరం మండల శాఖ అధ్యక్షునిగా ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. భీమదేవరపల్లి మండలం ముస్తఫాపూర్ బి ఆర్ కే ఫంక్షన్ హాల్ లో భీమదేవరపల్లి నూతన సర్పంచుల సమావేశం ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచుల ఫోరం అధ్యక్షునిగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు కేతిరి లక్ష్మారెడ్డిని గొల్లపల్లి సర్పంచ్ నేతుల చంద్ర మోహన్ ప్రతిపాదించగా మాణిక్యాపూర్ సర్పంచ్ ముద్దసాని మమత సదానందం బలపరచగా సమావేశానికి హాజరైన సర్పంచ్ లు చప్పట్లతో ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. ఉపాధ్యక్షులుగా గద్ద కుమారస్వామి యాదవ్ బోయిని మహేష్ గజ్జల సృజన రమేష్, గుగులోతు పూర్ణిమ రాజు నాయక్, ప్రధాన కార్యదర్శిగా శిక ప్రదీప్ సంయుక్త కార్యదర్శిగా నేతల మోహన్ కార్యదర్శులుగా బొల్లంపల్లి అజయ్ కుమార్ కొర్ర గోపాల్ ,వంగ తిరుమల సురేష్ గౌడ్, మండల రజిత మహేష్ కోశాధికారిగా డప్పు శ్రీనివాస్ ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా గడ్డం సుజాత రఘుపతి రెడ్డి, పూరడి భారతి జైపాల్ రెడ్డి, గూడెల్లి కల్పన తిరుపతిరెడ్డి భూక్య సునీత మణికంఠ, ముద్దసాని మమత సదానందం సిద్ధమల్ల రమా రమేష్ మేకల వెంకన్న బొల్లి మానస ప్రశాంత్ గౌడ్,గోపగాని తిరుపతి గౌడ్ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు చిట్టెంపెల్లి ఐలయ్య మాజీ ఎంపీపీ బొజ్జపురి అశోక్ ముఖర్జీ మాజీ నాయకులు కొలుగురి రాజు, మంగ రామచంద్రం ఆదరి రవీందర్ ఊస కోయిల ప్రకాష్ దబ్బా శంకర్ పిడిశెట్టి కనకయ్య మాదుగుల గోపి,కంకల సమ్మయ్య మాదుల చింటూ ఉన్నారు. ఈ సందర్భంగా సర్పంచుల ఫోరం అధ్యక్షుడు లక్ష్మరెడ్డి మాట్లాడుతూ సహకారంతో భీంరెడ్డిపల్లి మండలంలోని అన్ని గ్రామాలను అభివృద్ధి పరుచుకునే విధంగా సమిష్టి కృషితో ముందుకెళ్దాం అని తెలిపారు. తనపై నమ్మకం ఉంచి తనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు సర్పంచ్ లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా లక్ష్మరెడ్డి తో పాటు నూతన కార్యవర్గాన్ని పలువురు శాలువాలతో సన్మానించారు.



# ప్రలోబాలకు గురి చేసి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను బిఆర్ఎస్ పార్టీ లో చేర్చుకున్న బిఆర్ఎస్ పార్టీ నాయకులు

**అభివృద్ధిని చూసి, అవగాహన చేసుకుని బి.ఆర్.ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు**

**ప్రలోభాలతో ఆకర్షించి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను కొనలేరు**

**అదేవిధంగా ప్రజలు బిఆర్ఎస్ పార్టీని నమ్మే పరిస్థితిలో లేరు**

**దొంగ హామీలతో గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేండ్లు గద్దెనెక్కి లక్షల కోట్ల అవినీతి చేసి వాటాల పంపకంలో తేడా వచ్చి ఇప్పటికి కొట్టుకుంటున్న కల్వకుంట్ల కుటుంబం**



**ఏటూర్ నాగారం జనవరి 04 ప్రజా జ్యోతి :** దొంగ హామీలతో గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేండ్లు గద్దెనెక్కి లక్షల కోట్ల అవినీతి చేసి వాటాల పంపకంలో తేడా వచ్చి ఇప్పటికి కొట్టుకుంటున్న కల్వకుంట్ల కుటుంబంను ప్రజలు నమ్మే పరిస్థితి లో లేరు.ప్రలోభాలతో ఆకర్షించి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను కొనలేరు. అంటూ బి ఆర్ ఎస్ నాయకుల తీరుపై కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం పిఎసిఎస్ వైస్ చైర్మన్ చెన్నూరి బాలరాజు, మండల నాయకుడు చిటమట రఘు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఢ మండల ఇన్చార్జ్ ఇర్సవడ్ల వెంకన్న ఆధ్వర్యంలో ఏటూరునాగారం మండలం, రాంనగర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను బిఆర్ఎస్ పార్టీ నాయకులు నిన్న ప్రలోభాలకు గురిచేసి బి.ఆర్.ఎస్ పార్టీలో చేర్చుకోవడం జరిగింది.అధికార పార్టీ చేస్తూన్న అభివృద్ధిని చూసి అవగాహన చేసుకుని రెండవ వార్డ్ సభ్యులు వంకల శ్రీలత, కాంగ్రెస్ నాయకులు తిరిగి కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రలోభాలకు ఆకర్షితులను చేసి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను కొనలేరని స్పష్టం చేశారు.ఒకవేళ ప్రలోభాలకు గురి చేసిన అవగాహన చేసుకుని మళ్లీ కాంగ్రెస్ లోకి చేరడం జరుగుతుందన్నారు. దళితుడిని సీఎం చేస్తా, దళితులకు మూడెకరాల భూమి, బంగారు తెలంగాణ నిర్మాణం, నిరుద్యోగ భృతి, బిసి రిజర్వేషన్లు, దళిత బంధు, రైతులకు ఉచిత ఎరువులు, డబుల్ బెడ్ రూమ్ ఇల్లు, ఇంటికో ఉద్యోగం అంటూ అనేక దొంగ హామీలను ఇచ్చి, గద్దనెక్కి పదేళ్లు ప్రజలను మోసం చేసి, కుటుంబ పాలనతో లక్షల కోట్ల అవినీతి చేసి వాటాల పంపకంలో తేడా వచ్చి ఇప్పటికి కొట్టుకుంటున్న కల్వకుంట్ల కుటుంబీకులను తెలంగాణ సమాజం అర్థం చేసుకొని గద్దెదింపిందని అన్నారు. ఇకనైనా ప్రజలను,మా కార్యకర్తలను మభ్యపెట్టి ప్రలోభాలకు ఆకర్షితులను చేసి కొనలేరని అదేవిధంగా తెలంగాణ ప్రజలు బిఆర్ఎస్ పార్టీని నమ్మే పరిస్థితిలో లేరని గుర్తుచేస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో బొల్లె గాలిబ్, బొల్లె పెద్దన్న, మోహన్, వంకాయల భూమయ్య, గద్దె జయకృష్ణ, బంటు ఉదయ, పోడెం రాంబాబు, రమేష్, మంజుల, ప్రశాంత్, మనోజ్, అల్లి రాంబాబు తదితరులు పాల్గొన్నారు....

# సమ్మక్క సారలమ్మ గాద్దెల పునరుద్దరణ తెలంగాణ ప్రజల ఆకాంక్ష.





**ఏటూర్ నాగారం జనవరి 04 ప్రజా జ్యోతి :** శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర ఆసియా ఖండం లోని అతి పెద్ద గిరిజన జాతరగా ప్రాచుర్యం పొందింది ఇట్టి సంస్కృతి సంప్రదాయాలు దేశ నలుమూలల అంతర్జాతీయ స్థాయిలో తీర్చి దిదూటకు గద్దెల పునర్నిర్మాణం చేయడం జరుగుతుంది సమ్మక్క సారలమ్మ దేవతలు తెలంగాణ ప్రజల ప్రతిక ఆత్మగౌరవంగా నిలిచిన సందర్భం చూస్తున్నాం కోయ సంస్కృతి మౌకిక సాహిత్యం కాకుండ లిఖిత పూర్వం కంగా ఉన్న చరిత్ర అని ప్రపంచనీకీ చాటి చెప్పి ప్రయత్నంఅనేక మంది భక్తుల కోరిక మేరకు, చరిత్ర కారుల సలహా తో, మేధావుల సహకారం, పూజారుల అనుమతి తొ పునరాధరణ చేయడం జరుగుతుంది శ్రీ సమ్మక్క సారలమ్మ ఇండిజినియస్ ఆర్కియాలజికల్ రిసర్చ్ సెంటర్ వారి పరిశోధన గ్రంధాల ఆదరంగా 150 వేల్పుల తలపుతుల నుండి సేకరించిన సమాచారం తో యూనివర్సిటీ మేధావుల పునఃపరిశీలన చేసిన తర్వాత ప్రతి బొమ్మ నీ చారిత్రిక ఆధారాలు తో పొందుపరచడం జరిగింది ఎలాంటి విమర్శలకు తావు రాకుండా ఒకటికి పదిసార్లు ఆలోచన చేసి కోయ వేల్పుల గొట్టు గోత్రాలు పొందుపరచడం జరిగింది అధ్యయన కారులకు ఎలాంటి సందేహం ఉన్న వారికీ పుస్తక రూపం లో త్వరలోనే అందిస్తాం అన్నారు కుల మతాలకు అతీతంగా భక్తుల మనోభావాలకు అనుగుణంగా చారిత్రిక అంశాలు ఆధారాలతో పొందుపరిచేలా ప్రభుత్వం జాగ్రత్తలు తీసుకుంటుందని తెలిజేశారు.గద్దెల పునర్నిర్మాణంలో సుమారుగా 4 000 టన్నులకు పైగా వినియోగిస్తున్నారు. 271 చదరపు మీటర్ల విస్తీర్ణంలో 46 భారీ గ్రానైట్ రాతి స్తంభాల నిర్మిస్తున్నారు. భక్తులు దర్శించుకునే స్తంభాలను ఏర్పాటు చేసి వెదురు ఆకృతులను కోయ సంప్రదాయం జీవ కళల ప్రకృతి రమణీయంగా తీర్చిదిద్దుతున్నారు. 59 శిల్పాలను సమ్మక్క వంశానికి చెందిన వాటిని ప్రతిష్టించారు.ఈ పరిసర ప్రాంతంలో 7000 కోయ సంస్కృతిని సంబంధించిన వంశ చరిత్రకు సంబంధించిన శిల్పాలు 750 కోయ వంశాల పేర్లను సూచించేలా తీర్చిదిద్దారు. భారీ తోరణాలను ఆలయానికి సొగసులు అద్దెల వివిధ పరిమాణాలలో ఆకర్షణీయంగా ఏర్పాటు చేస్తున్నారు. 50 అడుగుల ఎత్తులో ఉన్న ఒక ప్రధాన తోరణం, 40 అడుగుల ఎత్తులో ఉన్న మూడు తోరణాలు,30 అడుగుల ఎత్తులో ఉన్న ఐదు ప్రత్యేక తోరణాలు ఆకర్షణగా నిలుస్తున్నాయి. వీటిని 250 మంది నిపుణులైన శిల్పులు చెక్కుతున్నారు. ఈ భారీ ఆదివాసి చరిత్ర నిర్మాణానికి డాక్టర్ హరిప్రసాద్ నేతృతం వహిస్తున్నారు. 1000 సంవత్సరాల చరిత్రను వెలికి తీయడంలో శ్రీ సమ్మక్క సార్లమ్మ ఆర్కేయాలజి సంస్థ వారి శ్రమ ఫలిస్తున్నది. మౌఖిక రూపంలోఉన్న కథకు ,తాళ పత్ర గ్రంధాలు కూడా ఈ నిర్మాణానికి వెన్నుదన్నుగా నిలుస్తూ గొప్ప చరిత్రను నిలబెడుతున్నాయి. ఇందులో ఎటువంటి అనుమానాలు ఉన్న సందేహాలకు తావివ్వకుండా ఉండేందుకు, ఈ రీసర్చ్ సెంటర్ ను సందర్శించి నివృత్తి చేసుకోవచ్చు. త్వరలో ఈ చరిత్రను తెలిపే గైడ్లను కూడా ప్రభుత్వం ఏర్పాటు చేసే చర్యలు తీసుకుంటుంది ఎవరికి కూడా ఇలాంటి అనుమానాలు అవసరం లేదు చరిత్ర ఆధారంగానే ఇక్కడ నిర్మాణం జరుగుతుంది. 12 రకాల పవిత్రత గల వృక్షలను, 140 రకాల ఔషధ మొక్కలను నాటుతో సంజీవని వనాన్ని ఇక్కడ ఏర్పాటు ఏర్పాటు చేస్తున్నారు.జాతర యొక్క విశిష్టతను తెలియజేసేందుకు సమ్మక్క తల్లి గద్దెల కు చేరుకున్న ప్రధాన ద్వారం అడ్డంగా రెండు వరుసలలో 18 దుప్పుల చిహ్నాలు నెలవంక ,ఏనుగు చిత్రం, ఆదిశక్తి పులి, తూత కొమ్ము, చక్రం ,రంభ ,నాగుపాము ,కల కోడి, కలక తామర పువ్వు, సూర్యచంద్రులు , జింక,సింహం, మనుబోతు ,త్రిశూలం, వంటికొమ్ము దుప్పి, ఖడ్గ మృగం ,ఎద్దు , ఎండి ముక్కు ,కొకడి వంటి చిత్రాలను చెక్కించి శిల్పాలను అమరుస్తున్నారు.మైపతి రచన రావుకాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ ములుగు జిల్లా నాయకురాలు

# రాయపర్తి గ్రామ పంచాయతీ సర్పంచికి సన్మానం



**రాయపర్తి జనవరి 4 ప్రజా జ్యోతి:** వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రము నూతన గ్రామ మేజర్ సర్పంచ్ గా భారీ మెజార్టీతో ఘనవిజయం సాధించి గెలిచిన గారె సహెంద్ర భిక్షపతి ని సన్మానించిన అద్వకేట్ శంఖరచారి.ఈ కార్యక్రమంలో రాయపర్తి మాజీ ఉపసర్పంచ్ మెహమూద్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కోతి వీరయ్య, మైనార్టీ నాయకులు అప్రోజు, అలంగిరి మసీద్ మౌజం సహుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# ముమ్మరంగా పరిశుద్ధ పనులు

**నిర్దిష్ట స్థలంలో చెత్త వేయాలి -వార్డు సభ్యులు నాగవత్ కిరణ్**



**ఏటూర్ నాగారం జనవరి 04 ప్రజా జ్యోతి :**ఏటూర్ నాగారం మండల కేంద్రంలో 15వార్డు సభ్యులు నాగవత్ కిరణ్ ఆధ్వర్యంలో అదివారం పరిశుద్ధ పనులు వ ు ు వ ు ్మ ం ో ం గా కొనసాగుతున్నాయి. వీధులు, డ్రైనేజీలు, ప్రభుత్వ కార్యాలయాల పరిసరాలు శు భ్రం చేయడంతో పాటు చెత్త తొలగింపు పనులు వేగంగా నిర్వహిస్తున్నారు. పారిశుద్ధ్య కార్మికులు ఉదయం నుంచే నిరంతరంగా పనిచేస్తూ పరిశుభ్రమైన వాతావరణం కల్పించేందుకు కృషి చేస్తున్నారు.అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలనలు చేపట్టి, పనుల పురోగతిని పర్యవేక్షస్తున్నారు. ప్రజలు కూడా సహకరించాలని, చెత్తను నిర్దిష్ట స్థలాల్లోనే వేయాలని సూచించారు. పరిశుద్ధ పనుల వల్ల పరిసరాలు పరిశుభ్రంగా మారి, ఆరోగ్య సమస్యలు తగ్గుతాయని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

# త్రైత సిద్ధాంత భగవద్గీత పై ప్రచారం

ప్రచారం చేస్తున్న ప్రబోధా సేవ సమితి హుజురాబాద్ కమిటీ సభ్యులు

**అక్కన్నపేట జనవరి 04 (ప్రజా జ్యోతి) :** సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండలం గొల్లకుంట గ్రామంలో ఇందు ధర్మ ప్రచారం వాహనం ద్వారా ప్రబోధా సేవ సమితి ఇందు జ్ఞాన వేదిక హుజురాబాద్ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఆదివారం త్రైత సిద్ధాంత భగవద్గీత వాటి అనుబంధ గ్రంథాల గురించి జ్ఞాన ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీ అధ్యక్షుడు రావుల తిరుపతి చారి మాట్లాడుతూ, గ్రామంలోని ప్రజలకు శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగేశ్వర్లు గురువు రచించిన త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం చేయడంతో పాటు ఉత్తరాయణం. భోగి. సంక్రాంతి. పండగల విశిష్టతను వివరించారు జీవాత్మ, ఆత్మ, పరమాత్మల విషయాన్ని శాస్త్రీయంగా తెలుసుకోవడానికి భగవంతుడు అందించిన ఏకైక జ్ఞానమార్గం భగవద్గీతగా పేర్కొన్నారు. భగవద్గీత జ్ఞాన బోధ సంబంధిత గ్రంథాలను ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రబోధా సేవ సమితి ఇందు జ్ఞాన వేదిక హుజురాబాద్ కమిటీ అధ్యక్షుడు రావుల తిరుపతి చారి, సభ్యులు గోపికృష్ణ, కుమారస్వామి, రామస్వామి, పద్మ, జ్యో



# రక్త పిపాసిగా మారిన వీధి కుక్క... అమీనాబాద్ లో చిన్నారిపై ఘాతుకం

**వీధి కుక్కల స్వైరవిహారం...చిన్నారి తల చర్మం ఊడిపోయేలా దాడి**

**అమీనాబాద్‌లో విషాదం.. భయం గుప్పిట్లో గ్రామస్తులు**

**చెన్నారావుపేట జనవరి 4 (ప్రజా జ్యోతి) :** ఆడుకోవాల్సిన వయసు.. పైగా ఆదివారం సెలవు రోజు.. తోటి పిల్లలతో కలిసి ఇంటి ముందు అల్లరి చేయాల్సిన ఆ చిన్నారి, కుక్క దాడిలో రక్తపు మడుగులో విలవిలలాడింది. చెన్నారావుపేట మండలం అమీనాబాద్ (కొత్తపల్లి) గ్రామంలో జరిగిన ఈ దారుణ సంఘటన స్థానికులను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. వివరాల్లోకెళ్తే..గ్రామానికి చెందిన సయ్యద్ కరీం కుమార్తె, చిన్నారి సయ్యద్ యాకూబ్ బి ఆదివారం సెలవు దినం కావడంతో మధ్యాహ్నం ఇంటి ముందు ఆడుకుంటోంది. సరిగ్గా అదే సమయంలో అక్కడకు వచ్చిన ఒక పిచ్చి కుక్క, ఒక్కసారిగా చిన్నారిపై విరుచుకుపడింది. కనికరం లేకుండా పాప తలపై కరిచి, తల పైభాగంలోని చర్మం ఊడిపోయేలా తీవ్రంగా గాయపరిచింది. పాప ఆర్తనాదాలు విన్న ఇరుగుపొరుగు వారు పరుగెత్తుకు వచ్చి కుక్క బారి నుండి చిన్నారిని రక్షించారు.తీవ్ర రక్తస్రావం అవుతుండటంతో కుటుంబ సభ్యులు చిన్నారిని వెంటనే నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. గాయం లోతుగా ఉండటంతో వైద్యులు అత్యవసర చికిత్స అందించి 7 కుట్లు వేశారు. ప్రస్తుతం పాప ప్రాణాపాయం నుండి బయటపడినప్పటికీ, ఆ పసి హృదయం ఆ భయం నుండి ఇంకా





కోలుకోలేకపోతోంది. ఈ విషయమై గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో వీధి కుక్కలు గుంపులు గుంపులుగా తిరుగుతున్నా, అధికారులు పట్టించుకోవడం లేదని వారు ఆరోపిస్తున్నారు.ఇప్పటికైనా స్థానిక ప్రజా ప్రతినిధులు, పంచాయతీ అధికారులు నిద్ర మత్తు వదిలి వీధి కుక్కల నియంత్రణకు చర్యలు చేపట్టాలి. మరో చిన్నారికి ఇలాంటి పరిస్థితి రాకముందే స్పందించాలని పాప తల్లిదండ్రులు, గ్రామస్తులు కోరారు.

# ప్రపంచ ఆధిపత్య దాహానికి మరో ఉదాహరణ- వెనిజులా అధ్యక్ష దంపతుల అక్రమ అరెస్ట్

**వెనిజులా సార్వభౌమత్వంపై ప్రజాస్వామ్య ముసుగులో ప్రత్యక్ష దాడి**

**( ఏఐఎఫ్డి డబ్ల్యు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి- వంగల రాగసుధ**



**నర్సంపేట జనవరి 4 (ప్రజా జ్యోతి):** నర్సంపేట వెనిజులా దేశ అధ్యక్షుడు మధురోని అరెస్టు చేయడాన్ని, వెనుజులాపై యునైటెడ్ స్టేట్స్ యొక్క సైనిక దూకుడు బెదిరింపులను అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సమైక్య( ఏఐఎఫ్ డి డబ్ల్యూ ) రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండిస్తుందని, అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సమైక్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వంగల రాగసుధ అన్నారు. ఈ సందర్భంగా వంగల రాగసుధ మాట్లాడుతూ,వెనిజులా అధ్యక్షుడు మధురో దంపతులపై అమెరికా అక్రమ చర్యలు ఖండించాలని,ప్రపంచాన్ని తన ఆధిపత్యంలో ఉంచుకోవాలనే లక్ష్యంతో అమెరికా అనుసరిస్తున్న సామ్రాజ్యవాద విదేశీ విధానం మరోసారి బహిరంగమైందని,వెనిజులా ప్రజలు ప్రజాస్వామ్య పద్ధతుల్లో ఎన్నుకున్న అధ్యక్షుడు నికోలాస్ మధురోను అతని సతీమణిని అక్రమంగా అరెస్టు చేయడం అనేది కేవలం ఒక దేశంపై దాడి మాత్రమే కాదు అని, అంతర్జాతీయ రాజకీయ వ్యవస్థపై, సార్వభౌమత్వ సూత్రాలపై చేసిన బహిరంగ దాడి అని అన్నారు.ఐక్యరాజ్యసమితి చార్టర్ ప్రకారం ప్రతి దేశానికి తన రాజకీయ వ్యవస్థను, ప్రభుత్వాన్ని నిర్ణయించుకునే హక్కు ఉందని, కానీ అమెరికా తనను తాను “ప్రపంచ పోలీసుగా ప్రకటించుకుని, తనకు నచ్చని ప్రభుత్వాలను కూల్చడం, ఆ దేశాలపై ఆంక్షలు విధించడం, నాయకులను నేరస్తులుగా ముద్రవేయడం వంటి చర్యలకు పాల్పడుతోందని. ఇది నియమాల ఆధారిత అంతర్జాతీయ వ్యవస్థను అమెరికానే ధ్వంసం చేస్తున్న దుష్ట రాజకీయంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. లాటిన్ అమెరికా దేశాలపై అమెరికా జోక్యం కొత్తదేమి కాదని, చిలీ నుంచి క్యూబా వరకు, లిబియా నుంచి ఇరాన్ వరకు ఉ సహజ వనరులు, చమురు, భౌగోళిక ప్రాధాన్యత ఉన్న దేశాలపై ఆధిపత్యం కోసం అమెరికా సృష్టించిన రాజకీయ అస్థిరత చరిత్ర ప్రపంచానికి తెలిసిందేనని, వెనిజులాపై జరుగుతున్న ఈ అక్రమ అరెస్టు కూడా ఆ వనరుల రాజకీయాల లలో భాగమే అన్నారు. ఒక దేశాధ్యక్షుడిని, అతని కుటుంబాన్ని లక్ష్యంగా చేసుకుని అంతర్జాతీయ చట్టాలను పక్కన పెట్టి చర్యలు తీసుకోవడం రాష్ట్రాధికారం అనే మూలసూత్రానికే సవాలల్ గా మారిందని,రేపు ఇది ఏ దేశానికైనా వర్తించవచ్చు అని,అందుకే ఇది వెనిజులా సమస్య మాత్రమే కాదు ఉ ప్రపంచంలోని అన్ని స్వతంత్ర దేశాలకు సంబంధించిన హెచ్చరిక భావించాలని,ప్రపంచంలో బహుళ ధ్రువాల దిశగా రాజకీయాలు మారుతున్న ఈ సమయంలో, అమెరికా చేస్తున్న ఇలాంటి చర్యలు యుద్ధపు మానసికతను మళ్లీ రుద్దే ప్రయత్నంగా కనిపిస్తున్నాయని, ఇది అంతర్జాతీయ శాంతికి, దేశాల మధ్య సహకారానికి ప్రమాదకరం అని అన్నారు.మధురో దంపతులపై చేపట్టిన అక్రమ చర్యలను వెంటనే ఉపసంహరించుకోవాలని,వెనిజులా సార్వభౌమత్వాన్ని గౌరవించాలని,ఐక్యరాజ్యసమితి, అంతర్జాతీయ సంస్థలు అమెరికా దౌర్జన్యంపై స్పష్టమైన వైఖరి ప్రకటించాలని,ప్రపంచ ప్రజాస్వామ్యాన్ని నిజంగా నమ్మే దేశాలు, ప్రజాసంఘాలు, విద్యార్థులు, యువత ఈ సామ్రాజ్యవాద రాజకీయాలకు వ్యతిరేకంగా ఐక్యంగా నిలవాల్సిన సమయం ఇదని, అంతర్జాతీయ న్యాయం ఉ సామ్రాజ్యవాదానికి లోబడకూడద అన్నారు.

# మార్కెట్ కమిటీ డైరెక్టర్ ను పరామర్శించిన ఎమ్మెల్యే



**టేకుమట్ల జనవరి 4 ప్రజాజ్యోతి న్యూస్ :** టేకుమట్లమండలంలోని సుబ్బక్కపల్లి గ్రామ వాస్తవ్యుడు చిట్యాల మార్కెట్ కమిటీ డైరెక్టర్ లింగంపెల్లి కిరణ్ రావు కిడ్నీ నొప్పితో హన్మకొండ హాస్పటల్లో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకొన్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు హాస్పిటల్ కు వెళ్లి వారిని పరామర్శించి తన ఆరోగ్య పరిస్థితిపై డాక్టర్లతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు.అనంతరం కుటుంబ సభ్యులతో మాట్లాడి వారికి ఎల్లప్పుడూ అండగా ఉ ం ట ా వ ు ని భరోసాకల్పించారు.వారి వెంట మాజీ జెడ్పిటిసి పులి తిరుపతిరెడ్డి.మండల జిల్లా నాయకులు పాల్గొన్నారు.

# కుమ్మర్ల సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



**వరంగల్ సిటీ, జనవరి 04(ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్ర కుమ్మర్ల సంఘం వరంగల్ జిల్లా కమిటీ నూతన సంవత్సర క్యాలెండర్ 2026 ను జిల్లా అధ్యక్షుడు ఆవునూరి రామన్న ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఆదివారం గ్రేటర్ వరంగల్ మేయర్ గుండు సుధారాణి చేతుల మీదుగా మేయర్ ఛాంబర్ లో క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ కుమ్మరుల అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. అన్నిరంగాలలో అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర నాయకులు ఓదెల చందర్ రావు, ఆవునూరి ఆనందం, జనగామ జిల్లా అధ్యక్షులు వెలిశాల అశోక్, కలువల వీరస్వామి, ఆవునూరి సాంబమూర్తి, రవి, చరణ్ రాజ్, లింగమూర్తి, రాజేష్, కందికొండ కుమార్, నాగరాజు, సతీష్, యాదగిరి, ఓంకార్, చిన్న రాజు, ఓదెల సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# కొడకండ్ల గిరిజన బాలుర వసతి గృహాన్ని సందర్శించిన

**జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడు జాటోత్ హుస్సేన్ నాయక్**



**కొడకండ్ల, జనవరి 04 ( ప్రజాజ్యోతి) :ద** కొడకండ్ల మండలంలోని గిరిజన సంక్షమ బాలుర వసతి గృహన్ని జాతీయ ఎస్.టి. కమిషన్ సభ్యుడు జాతోథు హుస్సేన్ నాయక్ ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా వసతి గృహంలో ఉన్న విద్యార్థుల వసతి సదుపాయాలు, భోజన ఏర్పాట్లు, విద్యా వాతావరణం, ఆరోగ్య సదుపాయాలు, భద్రత, పారిశుధ్య పరిస్థితులు తదితర అంశాలను సమగ్రంగా పరిశీలించారు. గిరిజన విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షమ పథకాలు సక్రమంగా అమలవుతున్నాయా లేదా అన్నదానిపై అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా జాతీయ ఎస్.టి. కమిషన్ సభ్యులు మాట్లాడుతూ, గిరిజన విద్యార్థుల సంక్షమానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను మరింత బలోపేతం చేయాలని, వసతి గృహాల్లో మౌలిక వసతులు విద్యా ప్రమాణాలు మరింత మెరుగుపడేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఈ సందర్శన కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ , ఆర్డీవో ఘనపూర్ స్టేషన్ డి.ఎస్ వెంకన్న, ఎసిపి అంబటి నరసయ్య, డిటిడిఓ, డి.ఎస్.డి.సి.ఓ , తహసీల్దార్, ఎంపీడీవో, సంబంధిత లైన్ డిపార్ట్‌మెంట్ అధికారులు పాల్గొన్నారు.

# టెక్నికల్ సర్టిఫికెట్ కోర్సు పరీక్షలు జనవరి 10 నుండి ప్రారంభం

**భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి, జనవరి 4.** టెక్నికల్ సర్టిఫికెట్ కోర్స్ (టిసిసి) పరీక్షలు ఈనెల 10 నుండి 13వ తేదీ వరకునిర్వహించనున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి యం. రాజేందర్ మరియు ప్రభుత్వ పరీక్షల నియంత్రణ అధికారి సామల రమేష్ సంయుక్తంగా తెలియజేశారు. హాల్ టికెట్లను ఞఞఞ.ఎంవ్.వశ్రీఖఅస్త్రుఖఋ.స్త్రశీజ.ఋఅ వెబ్సైట్ నుండి డౌన్లోడ్ చేసుకోవచ్చు అని, డ్రాయింగ్ విద్యార్థులు డ్రాయింగ్ సామగ్రిని వెంట తెచ్చుకోవాలని, టైలరింగ్ విద్యార్థులు కుట్టు మిషన్ తీసుకొని పరీక్ష కేంద్రముకు రావాలని పరీక్ష కేంద్రము జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల భూపాల్ పల్లి నందు ఏర్పాటు చేసినట్లు వారు తెలియజేశారు.

# బాధిత కుటుంబనికి అండగా ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్

**చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి**



వరంగల్ జిల్లా రాయపర్తి మండలం మైలారం గ్రామంలో ఆదివారం బీఆర్ఎస్ పార్టీ నాయకులు బాధ యాకలక్ష్మ ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబన్ని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు పరామర్శించి, ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వారి కుటుంబ సభ్యులకు 50 కేజీల బియ్యం, ఆయిల్ క్యాన్ ను సహాయం గాఅందచేసిన ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులుపరుపటి శ్రీనివాస్ రెడ్డి.ఈ సహాయం ను వారి కుటుంబ సభ్యులకు అందించిన బీఆర్ఎస్ మండల పార్టీ నాయకులు లేతకుల రంగా రెడ్డి, వార్డ్ నెంబర్ లు పరుపాటి రవీందర్ రెడ్డి, గాడిపెల్లి రాములు, బెల్లి ఎల్లయ్య, తాటికాయల కేతమ్మ మండల పార్టీ నాయకులు సంధి దేవేందర్ రెడ్డి, పెరటి యాదవ రెడ్డి, పసునూరి శ్రీనివాస్, గబ్బేట యాకయ్య, సంకినేని ఎల్లస్వామి, కోలా సంపత్, బాధ సారయ్య, బోయిని కొమురయ్య, చిర్ర బిక్షపతి, బాధ సుధాకర్, బాధ సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# ఛత్రపతి శివాజీ విగ్రహ దగ్ధానికి ప్రయత్నించ్చిన బాద్యులు పై కఠిన చర్యలు తీసుకోవాలి

**రాష్ట్ర మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు**



**రాయపర్తి జనవరి 4 ప్రజా జ్యోతిః**
వరంగల్ జిల్లా రాయపర్తి మండలం బంధన్ పల్లి గ్రామంలోస్థానిక గ్రామస్తులు ఏర్పాటు చేసుకొని ప్రారంభానికి సిద్ధంగా ఉన్న ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహంను ఇటీవల కొంత మంది దుండగులు విగ్రహానికి నిప్పు అంటీచగా కొంత మేర విగ్రహము కాలిపోయినది. కాగా ఆదివారంస్థానిక నాయకులతో కలిసి విగ్రహానికి పాలాభిషేకం చేసి, ఛత్రపతి శివాజీ మహారాజ్ ఒక గొప్ప భారతీయ యోధుడు, మరాఠా సామ్రాజ్య స్థాపకుడు, పశ్చిమ భారతదేశంలో స్వతంత్ర రాజ్య స్థాపనకై పోరాడిన యుద్ధ వ్యూహ నిపుణుడు, మరియు ఆదర్శ పాలకుడు చిన్నతనం నుంచే నాయకత్వ లక్షణాలు, న్యాయ భావనతో ఎదిగిన నాయకుని విగ్రహన్నికి నిప్పంటించిన దుండగలను కఠినంగా శిక్షంచాలని అని డిమాండ్ చేసిన రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు.ఈ కార్యక్రమం లో మండల పార్టీ నాయకులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలకు ఆర్ధిక సహాయం అందించిన

**ఆరుణ్ నాయక్ ఏం. సి. పి. ఐ .(యు)మండల కార్యదర్శి**



**రాయపర్తి జనవరి 4 ప్రజా జ్యోతిః**
వరంగల్ జిల్లా రాయపర్తి మండలంలోని ఎం సి పి ఐ. (యు )పార్టీ రాయపర్తి మండల కార్యదర్శి గుగులోతూ అరుణ్ నాయక్ సన్నూరు గ్రామానికి చెందిన ఎం సి పి ఐ పార్టీ సీనియర్ నాయకులు చిన్నపాక సాయిలు గత నెల 28 తేదీన అనారోగ్యంతో మరణించగా ఆదివారం సాయిలు కుటుంబానికి 10,000 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించి వారి కుటుంబానికి ఎల్లవేళలా ఆదుకుంటామని గుగులోతు అరుణ్ నాయక్ భరోసా ఇచ్చారు. ఉమ్మడి సన్నూరు గ్రామంలో అమరజీవి కామ్రేడ్ గుగులోతు నాను నాయక్ ఆధ్వర్యంలో సన్నూరు గ్రామంలో అనేక ప్రజా పోరాటాలు చేసిన సీనియర్ కమ్యూనిస్టు నాయకుడిగా గుర్తింపు పొందిన కామ్రేడ్ సాయిలు కడదాకా కమ్యూనిస్టు నాయకుడిగా ప్రజా ప్రజ సమస్యల మీద పోరాడిన విప్లవ వీరుడు సాయిలు వారి మరణం యావత్ ప్రజానీకానికి పార్టీకి వారి కుటుంబానికి తీరని లోటుగా భావిస్తున్నాం. సన్నూరు గ్రామంలో సాయిలు జ్ఞాపకార్థంగా స్థూపాన్ని కూడా ఏర్పాటు చేస్తామని అరుణ్ నాయక్ అన్నారు.ఈ కార్యక్రమంలో సన్నూర్ సర్పంచ్ రజిత, రాంబాబు,నాయకులు కాయిత వెంకన్న, బుర్కా యాకయ్య, ఆంబోతు మల్లేశం, గుగ్గులోతు లక్ పతి, కోటియా నాయక్, రాములు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడాకారులకు జెర్సీలు పంపిణీ చేసిన మద్దులపల్లి సర్పంచ్ సరిత




**కాళేశ్వరం జనవరి-4(ప్రజాజ్యోతి)ః**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవాపూర్ మండలంమద్దులపల్లి గ్రామ సర్పంచ్ ఎల్పుల సరిత ఆదివారం క్రీడాకారులకు జెర్సీలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, మహాదేవపూర్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎంపీఎల్ఉ4 (మహాదేవపూర్ ప్రీమియర్ లీగ్) క్రీడల్లో మండలానికి చెందిన యువత ఉత్సాహంగా పాల్గొనడం ఎంతో అభినందనీయమని అన్నారు.యువతను క్రీడల్లో మరింతగా ప్రోత్సహించే కార్యక్రమంలో భాగంగా, మహాదేవపూర్‌కు చెందిన రెబల్ టీం క్రీడాకారులకు జెర్సీలు అందజేసినట్లు తెలిపారు. క్రీడలు యువతలో క్రమశిక్షణ, ఐక్యత, శారీరక దృఢత్వాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రెబల్ టీం మేనేజ్మెంట్ సభ్యులు రాజేందర్, లక్ష్మనారాయణ, లక్ష్మణ్, ఇమ్రాన్, అసిఫ్, నరేష్, అయ్యప్ప, నిస్కల్ తదితరులు పాల్గొన్నారు

# చిన్నారి సహస్రనుఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు



**రాయపర్తి జనవరి 4 ప్రజా జ్యోతిః**
వరంగల్ జిల్లా రాయపర్తి మండలం,బంధనపల్లి గ్రామంలోఆదివారం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షడు బాసాటి సుమతి-కిషన్ రావు దంపతుల కనిష్ఠ పుత్రిక సహస్ర నూతన ఫలపుష్పాలంకరణ వేడుకల్లో పాలకుర్తి నియోజకవర్గం వర్గ శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి ఆదేశాల మేరకు పాల్గొన్ని,చిన్నారిని ఆశీర్వదించిన రాయపర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షడు ఈదులకంటి రవీందర్ రెడ్డి మాజీ టీపీసీసీ కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి మండల ముఖ్య నాయకులు:- రెంటాల గోవర్ధన్ రెడ్డి,మాందాటి సుదర్శన్ రెడ్డి,ఓరుగంటి వెంకన్న,గుగులోత్ యాకూబ్ బందనపల్లి గ్రామ మాజీ సర్పంచ్ కౌడగాని ఉమా,డెక్క బాబు,కౌడగాని రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కొండూరు గ్రామంలో కాంగ్రెస్ పార్టీకి భారీ షాక్

**బీ ఆర్ ఎస్ పార్టీలో చేరిన కాంగ్రెస్ పార్టీ పార్టీ ముఖ్య నాయకులు**

**కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు**



**రాయపర్తి జనవరి 4 ప్రజా జ్యోతిః**వరంగల్ జిల్లా రాయపర్తి మండలం కొండూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు అయిన ఎనబోతుల దేవేందర్ (మండల పార్టీ ఉపాధ్యక్షులు), పట్నం సురేష్ (గ్రామ పార్టీ యూత్ అధ్యక్షులు), లింగాల అఖిల్, రాచకొండ శ్రీనివాస చారీ తదితరులు ఆదివారంహన్మకొండ లోని తన నివాసంలో బీ ఆర్ ఎస్ పార్టీ లో చేరగా గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కర్ర రవీందర్ రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు దేశబోయిన ఉపేందర్ పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న ఎస్సై

**టేకుమట్ల జనవరి 4 ప్రజాజ్యోతి న్యూస్ః**
టేకుమట్ల మండల కేంద్రానికి చెందిన గ్రామపంచాయతీ ట్రాక్టర్ డ్రైవర్ కొంద్ర తిరుపతి వారి పూరి గుడిసె షార్ట్ సర్క్యూట్ తోపూర్తిగాకాలిపోయినా విషయం తెలుసుకున్న టేకుమట్ల ఎస్సై సుధాకర్ 5000/- రూ॥ ఆర్థిక సహాయం అందజేశారు. గ్రామంలో ఏ సమస్యలు వచ్చిన నేనున్నానని ముందుకు వస్తున్న ఎస్ఐ సుధాకర్ కి మండల ప్రజలు అభినందిస్తున్నారు.



# నర్సంపేట మున్సిపాలిటి పై కాషాయ జెండా ఎగరవేస్తాం

- డాక్టర్ రాణా ప్రతాప్ రెడ్డి



**నర్సంపేట జనవరి 4 (ప్రజా జ్యోతి):** నర్సంపేట పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్ అధ్యక్షతన భారతీయ జనతా పార్టీ నర్సంపేట నియోజకవర్గ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పట్టణ ముఖ్య నాయకుల సమావేశంలో భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డా౹౹ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ..రానున్న మున్సిపాలిటీ ఎన్నికలకు నర్సంపేట నియోజకవర్గ నాయకులు సంసిద్ధం కావాలని కోరారు,కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి భారతీయ జనతా పార్టీ అభ్యర్థులను గెలిపించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని, నర్సంపేట మున్సిపాలిటీకి గత 11 సంవత్సరాలుగా కోట్ల రూపాయల నిధులు మంజూరు చేసింది కేంద్ర ప్రభుత్వమేనని,ఇటీవల మున్సిపాలిటీలో విలీనం అయిన గ్రామాలకు అమృత్ పథకం కింద 32 కోట్ల రూపాయలు కూడా కేంద్ర ప్రభుత్వామే కేటాయించింది.నర్సంపేట పట్టణంలో మంజూరు అయిన ప్రభుత్వ మెడికల్ కాలేజీ,హాస్పిటల్ కి ఎన్ హెచ్ఎం పథకం ద్వారా 68 కోట్ల రూపాయలను మంజూరు చేసింది కేంద్ర ప్రభుత్వమేనని,ఇంకా చాలా కేంద్ర ప్రభుత్వ పథకాల ద్వారా సీసీ రోడ్ల నిర్మాణం కానీ సైడ్ డ్రైనేజీ పనులు కానీ,సెంట్రల్ లైటింగ్ గాని ఇంకా చెప్పుకుంటు పోతే చాలా పథకాల ద్వారా ప్రజలు లబ్ధి పొందుతున్నారని .మున్సిపాలిటీ ఎన్నికల్లో ప్రజలు కమలం పువ్వు గుర్తుకు ఓటు వెయ్యడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు..ఈ కార్యక్రమంలో 2023 లో ఎమ్మెల్యేగా పోటీ చేసిన అభ్యర్థి కంభంపాటి పుల్లారావు,రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ వడ్డేపల్లి నర్సింహ రాములు,జిల్లా ఉపాధ్యక్షులు రేసు శ్రీనివాస్,పార్లమెంట్ కో కన్వీనర్ కట్ల రామచంద్ర రెడ్డి,సీనియర్ నాయకులు కునమల్లా పృథ్వీ రాజ్,మల్యాల వినయ్,జిల్లా కౌన్సిల్ మెంబర్స్ గంగిడి మహేందర్ రెడ్డి,పొదిల్లా రాంచందర్,శీలం సత్యనారాయణ ,బాల్నే జగన్,మాజీ కౌన్సిలర్ వీరన్న ,పట్టణ కమిటీ ప్రధాన కార్యదర్శులు,ఉపాధ్యక్షులు,బీజేవైఎం జిల్లా,నియోజకవర్గ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా లైసెన్సు ల్యాండ్ సర్వేయర్స్ 2025 అసోసియేషన్ ఎన్నిక

**వరంగల్ సిటీ, జనవరి 04(ప్రజాజ్యోతి):**

వరంగల్ జిల్లా లైసెన్సు ల్యాండ్ సర్వేయర్స్ 2025 అసోసియేషన్ ఎన్నికలు జిల్లా అసోసియేషన్ లీగల్ అడ్వైసర్ గోనె విజయ్ రెడ్డి, బర్ల పూర్ణచందర్ ఆధ్వర్యంలో ఆదివారం జరిగాయి. ఈ ఎన్నికల్లో అధ్యక్షుడిగా దేవునూరి రాజు ఎన్నికయ్యారు. వర్కింగ్ ప్రెసిడెంట్ గా రంగు శివ, ఉపాధ్యక్షుడిగా జినికిరి రాజ్ కుమార్, జనరల్ సెక్రటరీ గా గజవెల్లి ప్రదీప్, వరంగల్ డివిజన్ కో ఆర్డినేటర్ గా మామిడాల సాయి రామ్ ఎన్నికయ్యారు. అసోసియేషన్ సెక్రటరీలుగా బొమ్మెర రమ, మరుపట్ల ఏకాంబరం, కోశాధికారి గా ధర్మసోత్ కిరణ్, గౌరవ సలహాదారులుగా ఆవునూరి శివ కుమార్, విమెన్ కో ఆర్డినేటర్ గా బలుగురి దీపిక, నర్సంపేట డివిజన్ కో ఆర్డినేటర్ గా పెంతల విష్ణు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అలాగే 13 మండలాలకు 13 మంది కో ఆర్డినేటర్లు ఎన్నికయ్యారు.



# ఆదివాసీ బీజాల సుందర శిల్పాలతో సమ్మక్కసారలమ్మ ఆలయ ప్రాంగణం

- గిరిజన సంస్కృతి సాంప్రదాయాలకు శాశ్వత చిరునామా
- చరిత్రలో కనివిని ఎరుగని రీతిలో మేడారం జాతర నిర్వహణ
- రాష్ట్ర రెవెన్యూ,హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి





**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి)::**

ఆదివాసీ బీజాల సుందర శిల్పాలతో మేడారం సమ్మక్క సారలమ్మ ఆలయ ప్రాంగణం గిరిజన సంస్కృతి సాంప్రదాయాలకు శాశ్వత చిరునామాగా నిలుస్తుందని, చరిత్రలో కనీవిని ఎరుగని రీతిలో ప్రజాప్రభుత్వం మేడారం జాతరను నిర్వహించడానికి సంకల్పించుకుందని రాష్ట్ర రెవెన్యూ,హౌసింగ్,సమాచార పౌరసంబంధాల శాఖలమంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.ఆదివారం ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారం సమ్మక్క సారలమ్మ దేవాలయంనకు హెలికాప్టర్లో చేరుకున్న రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్,సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షమశాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క,జిల్లా కలెక్టర్ దివాకర,మహబూబా బాద్ ఎస్పీ శబరీష్ ,భూపాల పల్లి ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, ఐటిడిఏ పిఓ చిత్రామిశ్రా, పుష్పగుచ్చాలు ఇచ్చి ఘన స్వాగతం పలికారు.రాష్ట్ర రెవెన్యూ,హౌసింగ్,సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, మంత్రి సీతక్క,జిల్లా కలెక్టర్ దివాకర లతో కలిసి ఆలయ ప్రాంగణ ల్యాండ్ స్కేపింగ్ పనులను,ప్రధాన ఆర్చ్ నిర్మాణ పనులు,హరిత హొటల్ జంక్షన్ సుందరీకరణ, రహదారి నిర్మాణ పనులను,జంపన్నవాగు స్నాన ఘట్టాలు, లెవెలింగ్ పనులను, నీటినిల్వ కోసం ఏర్పాటు చేస్తున్నా ఆనకట్టల నిర్మాణ పనులను పరిశీలించారు.జంపన్న వాగు వద్ద ఏర్పాటు చేసిన ఇందిరా మహిళ శక్తి బ్యాంబూ చికెన్ క్యాంటీన్ ను మంత్రి పొంగు లేటి శ్రీనివాస రెడ్డి,మంత్రి సీతక్క,కలెక్టర్ దివాకరలతో కలిసి ప్రారంభించారు. అనంతరం మంత్రులు ఎంపి బలరాం నాయక్ తో కలిసి మేడారంలోని హరిత హొటల్ లో సంబంధిత శాఖల ఉన్నత స్థాయి అధికారులతో,గుత్తే దారులతో మేడారం జాతర అభివృద్ధి పనుల పురోగతిపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి పొంగు లేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ..ఆలయ ప్రాకారం పిటి బీమ్స్ అమరిక పనులను, గద్దెల రాతిస్తంభాల పై బ్రాకెట్ లను త్వరిత గతిన ఏర్పాటు చేయాలని,ఆలయ ప్రాంగణ మరియు జాతర సివిల్ వర్క్స్,క్యూ లైన్స్ షేడ్స్ నిర్మాణం మొత్తం జనవరి 12వ తేదీ వరకు పూర్తి చేయాలని ఆదేశించారు. నూతనంగా నిర్మించిన రహదారులకు ఇరువైపులా సైడ్ బర్మ్ లను ఏర్పాటు చేయాలని పబ్లిక్ స్థలాలను ప్రైవేట్ వ్యక్తులు దుకాణాలు ఏర్పాటు చేసుకోవడానికి చూస్తే కఠినచర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.మేడారం జాతర చుట్టూ ప్రక్కల ఎక్కడ కూడా త్రాగునీటి సమస్య రాకుండా బోర్ వెల్స్ చేతి పంపులు ఏర్పాటు చేయాలని,మేడారం ప్రాంతం సంక్రాంతి పండుగ ముందు నుండి జనవరి 31 వరకు విద్యుత్ కాంతుల వెలుగులతో భక్తులకు కనిపించాలని వాటికోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సంబధిత అధికారులకు సూచించారు. జాతర పరిసరాలను జోన్స్, సెక్టార్స్ వారిగా సిబ్బందిని ఏర్పాటు చేసుకొని పారిశుద్ధ్య పనులను చేపట్టాలని,పనుల విషయంలో నిర్లక్ష్యం వహిస్తే అధికారులైనా గుత్తేదారులైనా కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు.అనంతరం మంత్రులు పొంగులేటి శ్రీఅబశ్రీశ్రీనివాసఅబశ్రీశ్రీరెడ్డి,సీతక్క, ఎంపీ బలరాం నాయక్ లు శ్రీ సమ్మక్క సారలమ్మ తల్లులను దర్శించుకొని,ఆలయ అభివృద్ధి పనులను క్షత్ర స్థాయిలో పరిశీలించారు. అనంతరం మంత్రి పొంగులేటి శ్రీఅబశ్రీశ్రీనివాసఅబశ్రీశ్రీరెడ్డి పాత్రికేయులతో మాట్లాడుతూ..దేశ చరిత్ర లోనే కాదు ప్రపంచ చరిత్రలో గిరిజనులు సాంప్రదాయ బద్ధంగా,కోట్లాదిమంది గిరిజనేతరులు ఆరాధ్య దైవంగా పూజించే సమ్మక్క సారలమ్మ ఆలయ పునరుద్ధరణ పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తున్నామని రాష్ట్రరెవెన్యూ, హౌసింగ్,సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు.అనుకున్న గడువు లోగా ఆలయ పునరుద్ధరణ పనులు సాగుతున్నాయి.ఈ నెల 20లోగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒకరోజు ముందే ఇక్కడికి వచ్చి రాత్రి బస చేసి తెల్లవారి ఉదయం ఆలయ పునరుద్ధరణ పనులు పూర్తైన సందర్భంగా ప్రారంభించుకునే కార్యక్రమం చేపట్టబోతున్నాం అని తెలిపారు.సమ్మక్క సారలమ్మ భక్తులు సంతోష పడే విధంగా శుభవార్తగా ఈ విషయాన్ని తెలియజేస్తు న్నాను.ఈ సంవత్సరం జాతరను పురస్కరించుకొని ప్రతి జాతరకు వచ్చే దాని కంటే కూడా తెలంగాణ రాష్ట్రంతో పాటు దేశంలోని రాష్ట్రాలకు చెందిన కోట్లాది మంది భక్తులు సమ్మక్క సారలమ్మ జాతరకు విచ్చేస్తున్నారని,దానికి తగ్గట్టుగా పెద్దఎత్తున ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు.సమ్మక్క సారలమ్మ జాతరలో మౌలిక వసతులతో పాటు అన్ని ఏర్పాట్లు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారని పేర్కొన్నారు. మంత్రి ధనసరి అనసూయ సీతక్క ఇక్కడే ఉండి పునరుద్ధరణ పనులను పర్యవేక్షస్తున్నారని పేర్కొన్నారు.ఆలయ పునరుద్ధరణ పనులు అనుకున్న సమయానికి పూర్తి చేసేవిధంగా కృషిచేస్తున్నారు. అమ్మవార్ల దయతో ఆలయ పునరుద్ధరణ పనుల కార్యక్రమం రాష్ట్ర ప్రభుత్వం ఛాలెంజ్ గా తీసుకొని చేపట్టిందని,తక్కువ సమయంలో రాతితో 200 ఏండ్ల వరకు చెక్కుచెదర కుండా ఉండేవిధంగా ఆలయ పునరుద్ధరణ పనులు చేపట్టామని స్పష్టం చేశారు. ఆలయ పునరుద్ధరణ పనులు ప్రారంభించుకున్నది మొదలుకుని అధికారులు, మంత్రులు, ప్రజాప్రతినిధులు, మీడియా మిత్రులు ఎంతో సహకరిస్తున్నారని అన్నారు. ఆలయ పునరుద్ధరణ పనులు వేగవంతంగా సాగేవిధంగా సహకరిస్తున్న,సహకరించిన ప్రతి ఒక్కరికి అభినందనలు, కృతజ్ఞతలు తెలియజేస్తున్న అని అన్నారు.అనంతరం హెలిప్యాడ్ లో మంత్రులు పొంగులేటి శ్రీఅబశ్రీశ్రీనివాసఅబశ్రీశ్రీరెడ్డి, సీతక్క,ఎంపీ బలరాంనాయక్ లు హైదరాబాద్ కు బయలు దేరి వెల్లారు.ఈ కార్యక్రమంలో ఎన్పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి,ఐటీడీఏ పీఓ చిత్ర మిశ్రా,మహబూబాబాద్ ఎస్పీ శబరీష్,భూపాలపల్లి ఎస్పీ శిరీషెట్టి సంకీర్త్,ఏఎస్పీ మనన్ భట్, అదనపు కలెక్టర్లు (రెవెన్యూ)సిహెచ్ మహేందర్ జీ(స్థానిక సంస్థలు) సంపత్ రావు,ఓఎస్డీ శివమ్ ఉపాధ్యాయ,గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవిచందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి,ఆర్ అండ్ బి ఈ ఎన్ సి,ఆర్డీఓ వెంకటేష్, పూజారుల సంఘం అధ్యక్షుడు సిద్ధబోయిన జగ్గారావు,జిల్లా అధికారులు, ఆర్కిటెక్చర్,గుత్తేదారులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# మేడారం జాతరలో సమ్మక్క భక్తులకు బొంగులో(బ్యాంబు) చికెన్

**- బ్యాంబు చికెన్ షాపును ప్రారంభించిన జిల్లా ఇంచార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, మంత్రి సీతక్క**




**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):** ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారం జాతరకు వచ్చే సమ్మక్క సారలమ్మ భక్తులకు కొత్త రుచి ప్రారంభం కాబోతోంది.ఎక్కువగా అల్లూరి సీతారామరాజు మన్యం జిల్లాలో లభించే చుక్కా నూనె లేని బ్యాంబు చికెన్ మేడారంలో ఈసారి లభించనుంది.ఆదివారం మేడారం వచ్చిన మంత్రి సీతక్కతోపాటు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిలు ఈ షాపులను ప్రారంభించారు.మేడారం జాతర ప్రాంగణంలో 485 చికెన్ వంటకాల షాపులతో పాటు జాతరకు వచ్చే ప్రధాన రహదారుల్లోకూడా మరో 80 కి పైగా ఈ బొంగులో చికెన్ షాపులు వెలువనున్నాయి. జంపన్న వాగు దగ్గర మహిళా సంఘాల ఆధ్వర్యంలో మొట్ట మొదటి సారిగా మేడారం జాతరలో ఏర్పాటు చేసిన ఆరోగ్యం,నాణ్యమైన ఆయిల్ లేని బ్యాంబూ చికెన్ అందించడమే ఈ మహిళా సంఘాలు ఏర్పాటుచేసిన షాపు లక్ష్యమని తెలుస్తుంది. మేడారానికి చెందిన ఆంజనేయ స్వయం సహాయక సంఘం ఆధ్వర్యంలో జంపన్న వాగు ప్రాంతంలో ప్రాంతంలో సంధ్య తదితరుల ఆధ్వర్యంలో ఇవి ఏర్పాటు చేశారు.



# ఆశా కార్యకర్తపై చర్యలు తీసుకోవాలని ఎంపీడీఓ, వైద్యాధికారికి ఫిర్యాదు

**ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఫిర్యాదు.**

**చెన్నారావుపేట జనవరి 4 (ప్రజా జ్యోతి):** నిబంధనలకు విరుద్ధంగా రాజకీయ ప్రచారంలో పాల్గొన్న ఆశా కార్యకర్తపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ చెన్నారావుపేట మండల ఎన్నికల అధికారి (ఎంపీడీఓ) వెంకటశివానంద్, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి సరోజకు ఫిర్యాదు అందింది. మండల కేంద్రంలోని జీడిగడ్డ తండాకు చెందిన గుగులోతు బొంద్యాలు, గుగులోతు లచ్చిరాంలు ఈ మేరకు వేర్వేరుగా ఫిర్యాదులు అందజేశారు. వారి కథనం ప్రకారం.. చెన్నారావుపేట మండలంలోని జీడిగడ్డ తండాలో ఆశా కార్యకర్తగా పనిచేస్తున్న ఇస్లావత్ రూపావతి, ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో ఒక అభ్యర్థి తరపున ఇంటింటికీ తిరిగి



ప్రచారం నిర్వహించిందని. అంతేకాకుండా, సర్పంచ్ గెలిచిన అనంతరం నిర్వహించిన విజయోత్సవ వేడుకల్లో పాల్గొని నృత్యం కూడా చేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు.ప్రభుత్వ విధుల్లో ఉండి ఒక పార్టీ అభ్యర్థికి మద్దతుగా ప్రచారం చేయడంపై ఆమెను ప్రశ్నించగా,నా ఇష్టం వచ్చినట్లు చేసుకుంటాను, అడిగే హక్కు మీకు లేదు అంటూ దురుసుగా సమాధానం ఇచ్చారని ఫిర్యాదుదారులు వ్యక్తం చేశారు. నిబంధనలు అతిక్రమించిన రూపావతిపై విచారణ జరిపి, శాఖ పరమైన చర్యలు తీసుకొని ఆమెను విధుల నుంచి తొలగించాలని వారు డిమాండ్ చేశారు.

# వర్ధన్నపేట మున్సిపాలిటీలో ఓటర్ల విభజనలో తీవ్ర అవకతవకలు

**మున్సిపల్ కమిషనర్‌కు అంబేడ్కరిజం జేఏసీ వినతి**

**వర్ధన్నపేట జనవరి 4, ప్రజా జ్యోతి :** వర్ధన్నపేట మున్సిపాలిటీలో ఇటీవల విడుదల చేసిన వార్డుల వారీ ఓటర్ల ముసాయిదా జాబితాలో తీవ్ర అవకతవకలు జరిగాయని అంబేద్కరిజం జేఏసీ వర్ధన్నపేట నాయకులు ఆరోపించారు. ఈ మేరకు మున్సిపల్ కమిషనర్‌కు వారు ఒక వినతిపత్రాన్ని సమర్పించారు.తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీలకు వార్డుల వారీగా ఓటర్ల ముసాయిదా జాబితాను విడుదల చేయాల్సి ఉండగా, వర్ధన్నపేట పురపాలక సంఘంలో విడుదల చేసిన ఓటర్ల జాబితాలో అనేక లోపాలు ఉన్నాయని జేఏసీ పేర్కొంది.మొత్తం 10,539 మంది ఓటర్లను 12 వార్డులకు కేటాయించిన విధానంలో తీవ్ర అసమానతలు ఉన్నాయని తెలిపారు. విడుదల చేసిన ముసాయిదా ప్రకారం**1వ వార్డు ‍ఉ 733.,2వ వార్డు ఉ 1103,3వ వార్డు ఉ 666,**
**4వ వార్డు ఉ 994 ,5వ వార్డు ఉ 1052,6వ వార్డు ఉ 971,,7వ వార్డు ఉ 810,8వ వార్డు ఉ 821 ,9వ వార్డు ఉ 891.**
**10వ వార్డు ఉ 824,11వ వార్డు ఉ 66112వ వార్డు ఉ 1013**ఈ విధంగా ఒక వార్డుకు మరొక వార్డుకు 300 నుంచి 400 ఓట్ల వరకు తేడా ఉండటంతో పట్టణ ప్రజలు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు.గత మున్సిపల్ ఎన్నికల సమయంలో విడుదల చేసిన ఓటర్ల జాబితాలో స్వల్ప తేడాలే ఉండేవని, అయితే ఈసారి ఉద్దేశపూర్వకంగా కొన్ని వార్డుల నుంచి ఓటర్లను తొలగించి, ఇతర వార్డుల్లో చేర్చినట్లు ప్రజల్లో బలమైన అనుమానాలు వ్యక్తమవుతున్నాయని పేర్కొన్నారు. కొన్ని వార్డుల్లో ఓటర్ల పేర్లు అనూహ్యంగా కనుమరుగయ్యాయని కూడా ఆరోపించారు.వార్డుల పునర్విభజన జరిగినట్లుగా కాకుండా, ఓటర్లను జంబ్లింగ్ పద్ధతిలో ఒక వార్డు నుంచి మరో వార్డుకు మార్చడం వల్ల ఓటర్లు తీవ్ర గందరగోళానికి గురవుతున్నారని తెలిపారు. మున్సిపల్ అధికారులు విడుదల చేసిన జాబితా ఓటర్ల ముసాయిదా కంటే వార్డుల పునర్విభజనలా ఉందని ప్రజలు చర్చించుకుంటున్నారని చెప్పారు. ఈ ముసాయిదా ప్రకారం ఎన్నికలకు వెళితే, ఎన్నికల అనంతరం ఏర్పడే పాలక మండలి ప్రజలకు సమాన అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందించలేని ప్రమాదకర పరిస్థితి ఏర్పడుతుందని అంబేడ్కరిజం జేఏసీ హెచ్చరించింది.అందువల్ల మరోసారి వార్డుల వారీగా ఓటర్ల కేటాయింపులను సమగ్రంగా పరిశీలించి, అన్ని వార్డుల్లో సమాన న్యాయంతో ఓటర్ల సంఖ్యను పునర్విభజన చేయాలని, అలాగే గతంలో ఏ వార్డులో ఉన్న ఓటరు అదే వార్డులో కొనసాగేటట్లు చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్‌ను వారు కోరారు.



# కొండేటి ఐలమ్మకు నివాళులర్పించిన

**మాజీ ఎమ్మెల్యే**

వర్ధన్నపేట జనవరి 4, ప్రజా జ్యోతి :వరంగల్ జిల్లా, వర్ధన్నపేట పట్టణానికి చెందిన కొండేటి నరసింహ సతీమణి, కొండేటి ఐలమ్మ ప్రథమ వర్ధంతి కార్యక్రమం హైదరాబాద్‌లోని జమాల్ స్ట్రీట్, వెంగల్ రావు నగర్‌లో ఉన్న వారి స్వగృహంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వర్ధన్నపేట మాజీ శాసనసభ్యులు, తెలంగాణ రాష్ట్ర ఎస్సీ మోర్చా మాజీ అధ్యక్షులు కొండేటి శ్రీధర్ హాజరై, ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారి వెంట కుమారుడుఉకోడలు కొండేటి మురళి దంపతులు, కూతురుఉఅల్లుడు రాధాఉభాను పాల్గొన్నారు. అదేవిధంగా కొండేటి ఏలీయా, కొండేటి మాధవ్, కొండేటి శ్రీనివాస్, కొండేటి మధు, కొండేటి ఎర్రబాబు, కొండేటి భాస్కర్, కొండేటి అఖిల్, పసునూరి సంజీవ తదితరులు హాజరై నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు ఆమె సేవలను స్మరించుకుంటూ, కుటుంబ సభ్యులకు తమ సానుభూతిని తెలియజేశారు.



# చెన్నారావుపేట సర్పంచ్ కంది శ్వేతా చైతన్య రెడ్డి లను సన్మానించిన రెడ్డి సంఘం



**చెన్నారావుపేట జనవరి 4 (ప్రజా జ్యోతి):** చెన్నారావుపేట మండల కేంద్రంలోని రెడ్డి రైతు మిత్ర పరపతి సహాయ సహకార పరపతి సంఘం మరియు లక్ష్మ రెడ్డి మహిళా పరపతి సంఘం ఆధ్వర్యంలో ఆదివారం నాడు నూతనంగా ఎన్నిక కాబడిన చెన్నారావుపేట మండల కేంద్రం సర్పంచ్ కంది శ్వేత చైతన్య రెడ్డి లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం అధ్యక్షులు గోపు శ్రీనివాస్ రెడ్డి, గోపు గోపాల్ రెడ్డి, గోపు వీర కరుణాకర్ రెడ్డి, కంది సాంబ రెడ్డి మన్నెం వీరేందర్ రెడ్డి, అంద్ర రామిరెడ్డి, ఎడ్ల రాజిరెడ్డి, ఏనుగందుల రాజిరెడ్డి ,కంది వెంకట్ రెడ్డి, జునుంతుల రాం రెడ్డి, శ్రీధర్ రెడ్డి ,మహేందర్ రెడ్డి, ఎనుగందుల జేయేందర్ రెడ్డి, రవీందర్ రెడ్డి, ,పింగిలి లక్ష్మరెడ్డి, అశోక్ రెడ్డి ,పత్తి నరసింహారెడ్డి, భాస్కర్ రెడ్డి, కేతిరి కృష్ణారెడ్డి ,కోమల్ రెడ్డి ,సమ్మిరెడ్డి, నారాయణరెడ్డి ,శంకర్ రెడ్డి మరియు లక్ష్మ రెడ్డి పరపతి సంఘం అధ్యక్షులు అంద్ర విజయ, గంగిడి కవిత, గోపు వెంకటమ్మ ,పింగిలి స్వరూప, మోతే సౌందర్య, రావుల సావిత్రి,కంది రజిత, జునుంతుల ప్రమీల, స్వప్న తదితరులు పాల్గొన్నారు.ఠ

# పురుగుల మందు తాగిన వ్యక్తి

**ఎంజీఎం లో చికిత్స పొందుతూ మృతి**

**ఎస్ ఐ ముత్యం రాజేందర్**

**రాయపర్తి జనవరి 4 ప్రజా జ్యోతి:**వరంగల్ జిల్లా రాయపర్తి మండలం కొత్తూరు గ్రామానికి చెందిన ఆకారపు నరసయ్య (55) వరంగల్లోని ఎంజీఎం దవాఖానాలో ఆదివారం మధ్యాహ్నం చికిత్స పొందుతూ మృతిచెందినట్లు స్థానిక ఎస్సై ముత్యం రాజేందర్ తెలిపారు. మృతుడు నరసయ్య భార్య ఎల్లమ్మ ఫిర్యాదు మేరకు గ్రామానికి చెందిన అద్దూరి శ్రీనివాసరావు దగ్గర గొర్రెల కాపరిగా నరసయ్య పనిచేస్తున్నాడు. పలుమార్లు యజమాని శ్రీనివాసరావు దూషించడంతో డిసెంబర్ 30న పురుగుల మందు తాగి ఆత్మహత్య కు ప్రయత్నించగా కుటుంబ సభ్యుల సహకారంతో చికిత్స నిమిత్తం వర్ధన్నపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అక్కడి వైద్యుల సలహా మేరకు వరంగల్ తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నాము అని ఎస్ ఐ తెలిపారు.



# మానవత్వం చాటుకున్న సర్పంచ్ కంది శ్వేత కృష్ణ చైతన్య రెడ్డి

**బాధిత కుటుంబానికి 50 కేజీల బియ్యం పంపిణీ**

**చెన్నారావుపేట జనవరి 04 (ప్రజా జ్యోతి) :** ఆపదలో ఉన్న వారికి అండగా నిలుస్తూ చెన్నారావుపేట గ్రామ సర్పంచ్, బిఆర్ఎస్ పార్టీ మండల అధికార ప్రతినిధి కంది శ్వేత కృష్ణ చైతన్య రెడ్డి తన ఉదారతను చాటుకున్నారు. వివరాల్లోకి వెళ్తే..చెన్నారావుపేట కాలనీకి చెందిన మట్టేవాడ మస్తాన్ ఇటీవల అనారోగ్యంతో కన్నుమూశారు. విషయం తెలుసుకున్న సర్పంచ్, మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు తక్షణమే స్పందించారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించి, వారికి భరోసా కల్పిస్తూ ఆదివారం నాడు



50 కేజీల బియ్యాన్ని స్థానిక నాయకుల ద్వారా అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీకి చెందినగ్రామ పెద్ద బర్ల దేవదాస్, కొంకటి రవి,నర్మెట సాంబయ్య, సాదు నర్సింగరావు, పసునూరి యాకోబు, జెంగిలి ఏషోబు, సింగిరెడ్డి అనిల్, బారేపాక నవీన్, పందిర్ల రాజేందర్, మందుల సాగర్, సాధు రాజు, పసునూరి స్వామి, రమేష్, రాజేష్, సుదర్శన్, అశోక్, శంకర్, ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

# ఇరుముడులతో శబరిమలై సన్నిధికి అయ్యప్ప భక్తులు

**మండల కేంద్రంలో ఊరేగింపుగా బయలుదేరిన మాలాదరణ స్వాములు**

**ఘనంగా వీడ్కోలు పలికిన కుటుంబ సభ్యులు**

**గణపురం ప్రజాజ్యోతి జనవరి 04 :** గణపురం మండల కేంద్రానికి చెందిన అయ్యప్ప మాలధారణ భక్తులు ఇరుముడులు కట్టుకొని శబరిమలై అయ్యప్ప స్వామి సన్నిధికి బయలుదేరారు. మండల దీక్ష చేపట్టిన మాలాధారణ భక్తులు గురు స్వామి యామ సుధీర్ ఆధ్వర్యంలో ఆదివారం మండల కేంద్రంలోని శ్రీ పట్టాభి సీతా రామచంద్రస్వామి దేవాలయంలో గురు స్వామి కరుణాకర్ చేతుల మీదుగా 30 మంది ఇరుముడులను కట్టుకున్నారు. అనంతరం అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాలాధారణ భక్తులకు కుటుంబ సభ్యులు బంధువులు ఘనంగా వీడ్కోలు పలికారు. అనంతరం ఇరుముడులతో పురవీధులగుండా



అయ్యప్ప నామస్మరణ చేస్తూ ఊరేగింపు నిర్వహించారు.

# బస్వారాజుపల్లి లో అజంతా యూత్ ఆధ్వర్యంలో మెగా మెడికల్ క్యాంప్

**గణపురం ప్రజాజ్యోతి జనవరి 04:** గణపురం మండలం బస్వారాజుపల్లి గ్రామం లో అజంతా యూత్ ఆధ్వర్యంలో శరత్ ఐ హాస్పిటల్, మెడికవర్ హాస్పిటల్ వారు మెడికల్ క్యాంప్ నిర్వహించడం జరిగింది ఈకార్యక్రమనికి ముఖ్య అతిధిగా గణపురం ఎస్ఐ రేఖ అశోక సర్పంచ్ సునీత శ్రీనివాస్ పాల్గొన్నారు ఎస్ ఐ అశోక్ మాట్లాడుతూ యూత్ ఇట్లాంటి సామాజిక కార్యక్రమాలు చేయడం శుభపరిణామం అని అన్నారు అజంతా యూత్ సభ్యులను అభినందనలు తెలిపారు. సర్పంచ్ సునీత శ్రీనివాస్ మాట్లాడుతూ అజంతా యూత్ సభ్యులను ఆదర్శగా తీసుకోని ప్రతి గ్రామంలో మంచి కార్యక్రమాలు చేయాలన్నారు.గ్రామ ప్రజలకు బిపి రక్త పరీక్షలు మరియు కళ్ల పరీక్షలు చేసి కళ్లద్దాలు ఇచ్చారు ఈకార్యక్రమంలో ఉపసర్పంచ్ వార్డ్ సభ్యులు గ్రామపంచాయతీ సిబ్బంది శరత్



హాస్పిటల్, మెడికవరు హాస్పిటల్ సిబ్బంది అజంతా యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# రాములవారి తాళంబ్రాలలకు వినియోగించు వడ్ల పూజ భద్రాచలం లో ఘనంగా జరిగింది

**గణపురం ప్రజాజ్యోతి జనవరి 04:** భద్రాచలంలో శ్రీ సీతారామచంద్ర స్వామి జన్మ నక్షత్రం పునర్వసు సందర్భంగా భద్రగిరి లో శ్రీరామదాసు భక్త మండలి చెల్పూర్ వారి కోటిగోటి తలంబ్రాలు తయారీకి వినియోగించే వడ్ల పూజా కార్యక్రమం భక్త రామదాసు ట్రస్ట్ కొత్తగూడెం వారి గిరి ప్రదక్షణ కార్యక్రమం భక్తుల కోలాటాలు రామనామ స్మరణ నడుమ వేద పండితుల మంత్రోచ్చారణల నడుమ ఆలయ ఈవో దామోదర్ రావు ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా నిర్వహించబడ్డాయి కార్యక్రమంలో భక్త రామదాసు పదవతరం వారసులు కంచర్ల శ్రీనివాసరావు దంపతులు రామదాసు భక్తమండలి వ్యవస్థాపక అధ్యక్షులు రామదాసు తిరుపతి దంపతులు ఆలయ ఏఈవోలు సాయిబాబా, శ్రావణ్ కుమార్ మురళికృష్ణమాచార్యులు, రామకృష్ణ ప్రసాద్ ఆచార్యులు వేద పండితులు ఆలయ సిబ్బంది భక్తులు అధిక సంఖ్యలో



పాల్గొన్నారు ఈ పూజ జరిపించిన వడ్లను గోటితో ఒలవడానికి సంక్రాంతి తర్వాత భక్తులకు పంపిస్తామని అనంతరం భద్రాచలంలో శ్రీరామనవమి నాడు జరిగే రాములవారి కళ్యాణం కొరకు వినియోగిస్తామని రామదాసు తిరుపతి పేర్కొన్నారు.

## పాత ముగ్దుంపురంలో ఉచిత మెగా వైద్య శిబిరం



**చెన్నారావుపేట జనవరి 4 (ప్రజా జ్యోతి):** నర్సంపేట మండలంలోని పాత ముగ్దుంపురం గ్రామంలో ఆదివారం పోచమ్మ తల్లి ఆలయం వద్ద వేములపల్లి మొగిలి మెమోరియల్ ఫౌండేషన్, నర్సంపేట లయన్స్ క్లబ్ గ్లోరీ సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలను చేరువ చేయడమే లక్ష్యమని నర్సంపేట లయన్స్ క్లబ్ గ్లోరీ అధ్యక్షులు మోతె సమ్మిరెడ్డి, గ్రామ సర్పంచ్ ననుమాస కరుణాకర్ అన్నారు. నర్సంపేటకు చెందిన ప్రముఖ వైద్యులు వజ్జ సాగర్, మోతె నవత, శంకర్, పదాల రాహుల్, ఎడ్ల రమేష్, సింధూరి, మట్ట భరత్ రెడ్డిలు రోగులను పరీక్షించి, ఉచితంగా మందులను పంపిణీ చేశారు. గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకున్నారు. ప్రజల ఆరోగ్యం పట్ల బాధ్యతతో ఈ కార్యక్రమం చేపట్టామని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వేములపల్లి మొగిలి మెమోరియల్ ఫౌండేషన్ అధ్యక్షులు వేములపల్లి రాజు, లయన్స్ క్లబ్ ప్రతినిధులు మోతె ఇంద్రసేనారెడ్డి, మహమ్మద్ యాకూబ్, కాకతీయ కాలేజీ ప్రిన్సిపాల్ వీరమల్ల మాధవరెడ్డి, గ్రామ ఉపసర్పంచ్ అలువాల శ్రీనివాస్, వార్డు సభ్యులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## తోటి కార్మికునికి ఆర్థిక సాయం అందించిన వాల్వో డ్రైవర్స్

**గణపురం ప్రజాజ్యోతి జనవరి 04:** గణపురం మండలం పరశుంపల్లి పరిదిలోని ఓసీ త్రి లో పనిచేస్తున్న వాల్వో డ్రైవర్ భరత్ తండ్రి ఇటీవల మరణించిన విషయం తెలుసుకొన్న తోటీ వాల్వ్ డ్రైవర్స్ భరత్ స్వగ్రామం గణపురం మండలం కొండాపూర్ గ్రామంలో భరత్ స్వగృహానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి కొంత ఆర్థిక సహాయం అందించారు మేము మీకు అండగా ఉంటామని తెలిపారు ఈకార్యక్రమంలో వాల్వో డ్రైవర్స్ నాయకులు కార్మికులు పాల్గొన్నారు.



## కాకతీయ కాలువ పూడికతీత పనులు ప్రారంభం

**నల్లబెల్లి, జనవరి 4 ( ప్రజా జ్యోతి):** నల్లబెల్లి మండల పరిధిలోని కాకతీయ కాలువ (17-రా) పూడికతీత పనులు నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాలతో ఆదివారం తిరిగి ప్రారంభమయ్యాయి. గత కొన్ని రోజులుగా ఈ పనులు నిలిచిపోవడంతో సాగునీటి సరఫరాకు ఆటంకం ఏర్పడుతుందని, పంటలు ఎండిపోయే ప్రమాదం ఉందని స్థానిక రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ అంశంపై వెలువడిన కథనాలకు స్పందించిన కాంట్రాక్టర్ కడుదురి కట్టయ్య, పనులను సత్వరమే పూర్తి చేసేలా చర్యలు చేపట్టారు. ?మండలంలోని ఆర్శనపల్లి నుంచి నందిగామ వరకు ఉన్న కాలువలో పేరుకుపోయిన గుర్రపుడెక్క, మట్టిని తొలగించే ప్రక్రియ పూర్తిస్థాయిలో మొదలైంది. పూడిక వల్ల నీటి ప్రవాహం తగ్గి చివరి ఆయకట్టు రైతులకు అన్యాయం జరుగుతోందని పలువురు నేతలు ఈ సందర్భంగా పేర్కొన్నారు. పనుల పునఃప్రారంభం సందర్భంగా నందిగామ సర్పంచ్ భూక్య భాస్కర్, రేలకుంట సర్పంచ్ వాంకుడోత్ హేమలత శ్రీధర్, ఉప సర్పంచ్ ఎలబోయిన రఘుపతి తదితరులు పనులను పర్యవేక్షించారు. సాగునీటి సీజన్ దృష్ట్యా కాలయాపన చేయకుండా పనులు త్వరగా పూర్తి చేసి, రైతులకు సాగునీరు అందుబాటులోకి తీసుకురావాలని వారు కాంట్రాక్టర్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు తేజావత్ సమ్మయ్య నాయక్, వైనాల పవన్, మేడపల్లి సుధాకర్, కంచ రవి తదితరులు పాల్గొన్నారు.

